జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 112 | హైదరాబాద్, జులై 06 గురువారం 2023 | 8 పేజీలు | వెల : 5.00



# టార్గెట్ 5 లక్షలు



## సభాభారం కిషన్ రెడ్డిపైనే..

### నిన్న హైదరాబాద్‌కు రాగానే పదాధికారులతో మీటింగ్

### నేడు వరంగల్ కు పార్టీ స్టేట్ చీఫ్

### నాంపల్లి ఆఫీసులో కొత్త చీఫ్ కోసం ఏర్పాట్లు

### బాధ్యతల స్వీకరణకు ఆషాఢం అడ్డు?



**తెలంగాణలో అధికారమే లక్ష్యం**

- క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను
- ఏ బాధ్యత అప్పగించినా పనిచేస్తా
- మోదీ సభ సక్సెస్ చేస్తం
- ఈ నెల 9న హైదరాబాద్‌లో దక్షిణాది రాష్ట్రాల ముఖ్యనేతల సమావేశం
- రాబోయే ఎన్నికలపై చర్చించేందుకే
- బీజేపీ స్టేట్ చీఫ్ జీ కిషన్ రెడ్డి

**ప్రజాపాలన ప్రతినిధి**

ప్రధాని నరేంద్ర మోదీ సభ భారం పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై పడింది. ఈ నెల 8న ప్రధాన మంత్రి మోదీ వరంగల్ నగరంలో పలు కార్యక్రమాలకు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా కేయూ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో బీజేపీ బహిరంగసభకు ఏర్పాట్లు చేస్తోంది. ఇటీవల కాంగ్రెస్ ఖమ్మంలో నిర్వహించిన సభను తలదన్నేలా ఏర్పాట్లు, జనసమీకరణ చేయాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం భావించింది. ఈ మేరకు 5 లక్షల మంది హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నామని పార్టీ రాష్ట్ర గత అధ్యక్షుడు బండి సంజయ్ తెలిపారు. అధ్యక్ష పదవిలో మార్పు జరగడంతో ఆ భారం ఇప్పుడు కిషన్ రెడ్డిపై పడింది. ఢిల్లీలో ఉన్న కిషన్ రెడ్డి నిన్న సాయంత్రం హైదరాబాద్‌కు వచ్చి నేరుగా ర్యాడిసన్ హోటల్ చేరుకొని పదాధికారులతో సమావేశమయ్యారు. వరంగల్ సభ సక్సెస్ చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. నేడు వరంగల్ బయల్దేరి వెళ్తారు. రెండు రోజుల పాటు అక్కడే మకాం వేసి జనసమీకరణ, ఏర్పాట్లపైనే ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తారని సమాచారం.

**బాధ్యతల స్వీకరణకు ఆషాఢం అడ్డు**

కిషన్ రెడ్డి నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడానికి ఆషాఢమాసం అడ్డుగా మారింది. ప్రస్తుతానికి కుర్చీలో కూర్చోకుండానే అధ్యక్షుడిగా కొనసాగుతారనే చర్చ నడుస్తోంది. అయితే పార్టీ ఆఫీసు బేరర్లు, సిబ్బంది మాత్రం నూతన అధ్యక్షుడి చాంబర్ లో ఏర్పాట్లు చేస్తున్నారు. కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరిస్తారా..? శ్రావణ మాసం వరకు వెయిట్ చేస్తారా..? అనేది ఆసక్తికరంగా మారింది.

# కొత్తగా మరో 8 మెడికల్ కాలేజీలు

## తెలంగాణ సర్కార్ అనుమతి.. భారీగా పెరిగిన ఎంబీబీఎస్ సీట్లు



హైదరాబాద్: తెలంగాణకు కొత్తగా మరో 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు రానున్నాయి. ఈ మేరకు అనుమతులు మంజూరు చేస్తూ సర్కార్ బుధవారం (జులై 5) ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా మంజూరైనా మెడికల్ కాలేజీలు జోగులాంబ గద్వాల్, నారాయణ్ పేట్, ములుగు, వరంగల్, మెదక్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాల్లో ఏర్పాటు చేయనున్నారు. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ కలిగిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ దేశంలోనే అరుదైన రికార్డు దక్కించుకుంది. దీంతో ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉండాలనే సీఎం కేసీఆర్ లక్ష్యం త్వరలోనే నెరవేరబోతోంది. కేసీఆర్ పాలనలో గత 9 ఏళ్ల కాలంలో మొత్తం 29 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మంజూరయ్యాయి.దీంతో రాష్ట్రంలో మొత్తం ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 10 వేలకు చేరువకానున్నాయి. మారుమూల ప్రాంతాలకు సైతం సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు చేరువవుతున్నాయి. స్థానికంగా ఉంటూనే ఎంబీబీఎస్ చదివేందుకు అవకాశాలు పెరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండాలనే సీఎం కేసీఆర్ లక్ష్యం సాకారమవుతుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన వైద్య విద్య విప్లవమిది అని మంత్రి హరీశ్ వాఖ్యానించారు.

# మామూళ్ళ మత్తు కమ్మిందా..!

## ఒత్తిళ్లు కు లొంగిపోయారా..?

### జిల్లాలో నీరుగారి పోతున్న విద్యాహక్కు చట్టం

### విద్యార్థి సంఘాల ఆందోళనలు పట్టించుకోని అధికారులు

### విద్యాశాఖ అధికారుల తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పేరెంట్స్



**కామెర వెంకటస్వామి, మంచిర్యాల బ్యూరో**

నిబంధనలు పక్కన పెట్టి అడిగిందే తడువుగా విచ్చలవిడిగా ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలకు అనుమతులు మంజూరు చేయడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారులు తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్నారు. కార్పోరేట్ విద్యా సంస్థలు రావడం, విద్యను అందించే విషయంలో పోటీతత్వం మంచిదే ఐతే ఆయా సంస్థలు ఏమేరకు నిబంధనలు పాటిస్తున్నాయి,. తద్వారా ప్రజలు ఎంత మేరకు ప్రయోజనం పొందుతున్నారని చూడాల్సిన అధికారులు వారి ప్రయోజనాలు మాత్రమే దృష్టిలో పెట్టుకొని అనుమతు ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థల్లో అనేక లోపాలను విద్యార్థి సంఘాల నాయకులు అధికారుల దృష్టికి తెచ్చినా స్పందన రావడంలేదు. ఈ మధ్య కాలంలో ప్లే కార్డ్ లు పట్టుకుని విద్యాసంస్థల ముందర , జిల్లా కలెక్టర్, విద్యాశాఖ కార్యాలయాల వద్ద విద్యార్థి సంఘాల నాయకులు నిరసన ఆందోళన వ్యక్తం చేశారు.

(మిగతా 5లో..)

## తెలంగాణ, కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు పదోన్నతి..

**'సుప్రీం' కొలీజియం సిఫారసు..!**




ఢిల్లీ: ఇద్దరు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ వెంకటనారాయణ భట్టిలను సుప్రీంకోర్టు పదోన్నతి కల్పించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు జడ్జిలుగా కొలీజియం బుధవారం సిఫారసు చేసింది. ప్రస్తుతం జస్టిస్ ఉజ్జల్ భుయాన్ తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేస్తున్నారు. జస్టిస్ భట్టి కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా కొనసాగుతున్నారు. జస్టిస్ ఉజ్జల్ భుయాన్ అక్టోబర్ 17, 2011న గువాహటి హైకోర్టు న్యాయమూర్తిగా నియామకమయ్యారు. గతేడాది జూన్ 28న ఆయన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా పని చేస్తున్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా సుదీర్ఘ పదవీకాలంలో జస్టిస్ భుయాన్ వివిధ న్యాయ రంగాల్లో గణనీయమైన అనుభవం ఉన్నది. ఆయన బాంబే హైకోర్టు న్యాయమూర్తిగాను సేవలందించారు. జస్టిస్ భట్టి ఏప్రిల్ 12, 2013న ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియామకమయ్యారు. మార్చి 2019లో కేరళ హైకోర్టుకు బదిలీ అయ్యారు.

## మణిపూర్‌లో కొనసాగుతున్న హింస.. ఆయుధాల లూటీకి యత్నం



ఇంఫాల్ : మణిపూర్‌లో హింస కొనసాగుతోంది. మంగళవారం అర్ధరాత్రి తౌబాల్ జిల్లాలో ఇండియన్ రిజర్వ్ బెటాలియన్ (ఐఆర్‌బి) క్యాంప్ నుండి ఆయుధాలను దోచుకోవడానికి ఓ గుంపు యత్నించింది. ఈ గుంపును భద్రతా దళాలు అడ్డుకున్నాయి. ఈ ఘటనలో 27 ఏళ్ల వ్యక్తితో పాటు అస్సాం రైఫిల్స్‌కి చెందిన జవానుకి తీవ్ర గాయాలైనట్లు అధికారులు తెలిపారు. ఆయుధాలు, మందుగుండు సామగ్రిని దోచుకోవడానికి ఖంగాబోక్ ప్రాంతంలోని 3వ ఐఆర్‌బి బెటాలియన్ శిబిరంలోకి చొరబడేందుకు గుంపు ప్రయత్నించిందని వారు తెలిపారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించిన బలగాలు రబ్బరు బుల్లెట్లు, టియర్‌గ్యాస్ షెల్స్ ప్రయోగించారని అధికారులు తెలిపారు. మణిపూర్‌లోని చాలా పోస్టుల వద్ద పరిస్థితి ఉద్రిక్తంగానే ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 118 చెక్ పాయింట్లను ఏర్పాటు చేశారు. మొత్తం 326 మందిని అరెస్టు చేశారు. బుధవారం తెల్లవారు జామున కూడా భారీగా కాల్పులు చోటు చేసుకొన్నాయి. అయితే ఈ ఘటనకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి వుంది.



## ఓ వైపు అంతర్గత పోరు.. మరోవైపు అధిష్ఠానం ఆదేశాలు

హైదరాబాద్, జూలై 5, :తెలంగాణ బీజేపీ.. ఓ వైపు అంతర్గత పోరు.. మరోవైపు అధిష్ఠానం ఆదేశాలు.. ఎన్నికలకు సమాయత్తం.. మార్పు మొదలుకాబోతోంది.. ఇలా ఎన్నో చర్చలు.. మరెన్నో ప్రచారాలు.. ఈ తరుణంలోనే తెలంగాణ బీజేపీ నాయకత్వ మార్పు విషయంలో.. అంతా అనుకున్నట్టే జరిగింది.. అధిష్ఠానం నాయకత్వ మార్పుకే పచ్చజెండా ఊపింది.. వరుసగా కీలక నాయకులతో భేటీ అయిన అధిష్ఠానం సంచలన నిర్ణయం తీసుకుంది. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా కిషన్ రెడ్డిని నియమించింది. అంతేకాకుండా ఈటల రాజేందర్ కు కూడా కీలక పదవిని ప్రకటించింది. తెలంగాణ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ గా ఈటల రాజేందర్ ను ప్రకటించింది. ఈ ప్రకటనకు ముందు బండి సంజయ్ తెలంగాణ బీజేపీ చీఫ్ పదవికి రాజీనామా చేశారు. అయితే, ఎంపీ బండి సంజయ్ కుమార్ ను కేంద్ర క్యాబినెట్ లోకి తీసుకుంటారని ప్రచారం జరుగుతోంది. ఇంకా దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. అయితే, బండి సంజయ్ నాయకత్వంలోనే.. ఎన్నికలకు వెళ్తామని ఇప్పటికే పలుమార్లు ప్రకటించిన బీజేపీ హైకమాండ్.. ఆయన్ను కాదని.. కిషన్ రెడ్డికి అప్పగించడం పట్ల కొందరు.. ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి బండి సంజయ్ రాజీనామా చేసిన సందర్భంగా ఆయనకు మద్దతుగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు నల్లగొండ పట్టణ అధ్యక్షుడు మొరిశెట్టి నాగేశ్వర్ రావు ప్రకటన విడుదల చేశారు. పార్టీ కోసం బండి సంజయ్ తన ప్రాణాన్ని, కుటుంబాన్ని పక్కన పెట్టి మరి.. రాష్ట్రంలో బలమైన ప్రత్యర్థిగా నిలిపారు.. అందరికీ ధైర్యాన్ని నింపిన బండి సంజయ్.. ఇప్పుడు రాజీనామా చేయడంతో పార్టీ గురించి ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్తాయని.. ఆయన రాజీనామాకు నిరసనగా తాను తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

## కేంద్ర మంత్రిగా సంజయ్

కరీంనగర్, జూలై 5, : నాయకత్వ పునర్వ్యవస్థీకరణపై బీజేపీ తెలంగాణ శాఖలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. బండి సంజయ్ భవితవ్యం, ఆయనను కేంద్ర మంత్రిగా నియమిస్తారా లేదా రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగిస్తారా అనేది త్వరలో వెల్లడి కానుంది. ఎన్నికల్లో గెలిచేందుకు తెలంగాణపై బీజేపీ అగ్రనాయకత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. త్రిముఖ్య వ్యూహంతో ఎన్నికలకు వెళ్లేందుకు బీజేపీ సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలోనే రాష్ట్ర పార్టీ నాయకత్వంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టేందుకు బీజేపీ రెడీ అయిందని సమాచారం. ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ని.. ఆ పదవి నుంచి తప్పించనున్నట్లు పార్టీలో జోరుగా చర్చ జరుగుతోంది. బండి సంజయ్‌ని తెలంగాణలో పార్టీ వ్యవహారాల బాధ్యత నుంచి తప్పించి కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకోనున్నారని ప్రచారం జరుగుతోంది సంజయ్‌కి కేంద్రమంత్రిగా లేదా సహాయక మంత్రి బాధ్యతలు అప్పగించనున్నట్లు గుసగుసలు వినబడుతున్నాయి. పార్టీ అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రణాళిక రచిస్తున్న బీజేపీ.. అందులో భాగంగానే రాష్ట్ర పార్టీ నాయకత్వంలో మార్పులకు సిద్ధమైందని సమాచారం. అందులో భాగంగానే బండి సంజయ్‌కి కేంద్రమంత్రి పదవి కట్టబెట్టాలని చూస్తోంది. ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన సంజయ్‌ని మంత్రి పదవిలో కూర్చోబెడితే.. హిందూత్వ అజెండాను జనాల్లోకి మరింత లోతుగా తీసుకెళ్తాడని బీజేపీ అగ్ర నాయకత్వం విశ్వసిస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్రమంత్రిగా బండి సంజయ్‌కి ఉండే ప్రోటోకాల్, స్పీచ్‌లు వచ్చే ఎన్నికల్లో పార్టీకి మరింత ఊపు తెచ్చే అవకాశం ఉందని బీజేపీ భావిస్తోంది. ఒక వేళ ఇదే జరిగితే కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డిని ప్రస్తుత మంత్రి పదవి నుంచి తప్పించి తెలంగాణలో పార్టీ వ్యవహారాలను అప్పగించే అవకాశం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కిషన్ రెడ్డి పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారు. దాంతో పార్టీతో ఆయనకు ఎన్నో ఏళ్ల అనుబంధం ఉంది. కిషన్ రెడ్డికి పార్టీ అధ్యక్ష బాధ్యతలను ఇస్తే.. అందరినీ కలుపుకుని పోతాడని, అలాగే రెడ్డి సామాజిక వర్గానికి మరింత దగ్గర కావొచ్చని బీజేపీ అనుకుంటోంది. పార్టీలో మార్పులు చేపడితే.. ఈటల రాజేందర్‌కు కూడా కీలక పదవిని కట్టబెట్టే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం ఈటల చేరికల కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు. అయితే ఆ పదవి పట్ల ఈటల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఈటలకు ఎన్నికల ప్రచార కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈ పదవిని అప్పగిస్తే.. పార్టీ అధ్యక్ష పదవికి సరిసమానంగా ఉంటుంది

## టమాటా బాటలో మిర్చి రూ.400



హైదరాబాద్, జూలై 5, :సవి తాపం వెళ్ళిపోతూ రుతుపవనాలు.. అడుగు పెట్టి తొలకరి జల్లులు పలకరించాయి. అయితే గత కొన్ని రోజులుగా కూరగాయలు, వెల్లుల్లి, అల్లం వంటి వస్తువుల ధరలు పైపైకి చేరుకుంటున్నాయి. ముఖ్యంగా టమాటా కిలో సెంచరీ దాటి రెండు వందల రూపాయలకు చేరుకునే దిశగా పరుగులు పెడుతోంది. ఇప్పుడు అదే బాటలో మిర్చి ధర కూడా పయనిస్తోంది. మిర్చి ధర మండిపోయింది. టమాటా ధర 100 దాటిన తర్వాత ఇప్పుడు మిర్చి కూడా మార్కెట్‌లో 400 రూపాయలు దాటుతోంది. దేశంలోని పలు ప్రాంతాల్లో పచ్చిమిర్చి కిలో రూ.300 నుంచి 400లకు చేరింది. మార్కెట్ నిపుణుల అంచనా ప్రకారం వర్షాకాలంలో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.ఎకనామిక్ టైమ్స్ ప్రకారం, చెన్నైలోని కొన్ని ప్రాంతాల్లో పచ్చిమిర్చి ధర కిలో రూ.100 ఉంటే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా అనేక ప్రాంతాల్లో సెంచరీ దాటింది. ఇక కొన్ని ప్రాంతాల్లో దాని ధర కూడా కిలో రూ.400లకు చేరుకుంది. కోల్‌కతాలో పచ్చిమిర్చి కిలో రూ.400కి చేరింది. ఇటీవలే వీటి ధరలు పెరిగాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. వర్షం కారణంగా పచ్చిమిర్చి దిగుబడి తగ్గి.. మార్కెట్ లో రాక తగ్గడంతో ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.గత వారం పచ్చిమిర్చి దిగుబడి 80 టన్నులకు తగ్గింది. చెన్నైకి రోజువారీ అవసరం 200 టన్నులు. పచ్చి మిరపకాయలకు డిమాండ్ ఎక్కువగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక నుంచి వచ్చే సరుకుల ద్వారానే తీరుతుంది. అయితే పచ్చిమిర్చి కొరతతో డిమాండ్ పెరిగి ధర పెరిగింది.ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు గత పంటలో తమ మిర్చికి మంచి ధర లభించకపోవడంతో ఇతర పంటలను ఉత్పత్తి చేయడం ప్రారంభించారు. ఫలితంగా పచ్చిమిర్చి దిగుబడి తగ్గి.. ధరలు పెరుగుతున్నాయని చెబుతున్నారు.

# వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టడానికి సిద్ధంగాఉన్న డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, 2023

ఢిల్లీ: భారత ప్రభుత్వం డిసెంబర్, 2019లో పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు2019ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. బిల్లు పార్లమెంటరీ జాయింట్ కమిటీ పరిశీలనకు పంపబడింది. సంయుక్త కమిటీ సంప్రదింపుల అనంతరం నివేదికను స్పీకర్‌కు సమర్పించింది. వాటాదారులు మరియు వివిధ ఏజెన్సీల అభిప్రాయాల సేకరణలను పరిగణలోకి తీసుకొని ఈ బిల్లు ఆగస్ట్, 2022లో ఉపసంహరించబడింది. భారత ప్రభుత్వం నవంబర్ 18, 2022న , డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు 2022 పేరుతో కొత్త ముసాయిదా బిల్లును ప్రచురించి ఈ ముసాయిదాబిల్లు పట్ల ప్రజల యొక్క అభిప్రాయాలను తెలుసుకోవడము ప్రారంభించింది. ఈ అంశంపై సమగ్రమైన మరియు వివరణాత్మక సంప్రదింపులు జరిగినాయి. ఈ విషయంలో ముఖ్యమైన గణాంకాలు క్రింది తెలియజేయబడినాయి. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టడానికి సిద్ధంగాఉన్న డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, 2023 భారత ప్రభుత్వం డిసెంబర్, 2019లో పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు2019ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. బిల్లు పార్లమెంటరీ జాయింట్ కమిటీ పరిశీలనకు పంపబడింది. సంయుక్త కమిటీ సంప్రదింపుల అనంతరం నివేదికను స్పీకర్‌కు సమర్పించింది. వాటాదారులు మరియు వివిధ ఏజెన్సీల అభిప్రాయాల సేకరణలను పరిగణలోకి తీసుకొని ఈ బిల్లు ఆగస్ట్, 2022లో ఉపసంహరించబడింది. భారత ప్రభుత్వం నవంబర్ 18, 2022న , డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు 2022 పేరుతో కొత్త ముసాయిదా బిల్లును ప్రచురించి ఈ ముసాయిదాబిల్లు పట్ల ప్రజల యొక్క అభిప్రాయాలను తెలుసుకోవడము ప్రారంభించింది. ఈ అంశంపై సమగ్రమైన మరియు వివరణాత్మక సంప్రదింపులు జరిగినాయి. ఈ విషయంలో ముఖ్యమైన గణాంకాలు క్రింది తెలియజేయబడినాయి. ప్రజల నుండి అందుకున్న వ్యాఖ్యలు 21,666. 46 సంస్థలు , సంఘాలు, మరియు పరిశ్రమల సంస్థలుతో వరుసగా సంప్రదింపులు జరిగాయి. భారత ప్రభుత్వంలోని 38 మంత్రిత్వ శాఖలు/ విభాగాల నుండి కూడా వ్యాఖ్యలు స్వీకరించబడ్డాయి. పైన జరిపిన సంప్రదింపులు మరియు వ్యాఖ్యల సమయంలో తెలియవచ్చిన అభిప్రాయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన అనంతరము డిజిటల్ వ్యక్తిగత డేటా రక్షణ బిల్లు, 2023 ముసాయిదాను ఖరారు చేయడము జరిగినది . వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వ్యక్తిగత డేటా రక్షణ బిల్లు, 2023 ప్రవేశపెట్టడానికి సిద్ధంగా ఉంది . 1,666. 46 సంస్థలు , సంఘాలు, మరియు పరిశ్రమల సంస్థలుతో వరుసగా సంప్రదింపులు జరిగాయి.భారత ప్రభుత్వంలోని 38 మంత్రిత్వ శాఖలు/ విభాగాల నుండి కూడా వ్యాఖ్యలు స్వీకరించబడ్డాయి పైన జరిపిన సంప్రదింపులు మరియు వ్యాఖ్యల సమయంలో తెలియవచ్చిన అభిప్రాయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన అనంతరము డిజిటల్ వ్యక్తిగత డేటా రక్షణ బిల్లు, 2023 ముసాయిదాను ఖరారు చేయడము జరిగినది . వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వ్యక్తిగత డేటా రక్షణ బిల్లు, 2023 ప్రవేశపెట్టడానికి సిద్ధంగా ఉంది .

## ప్రజలకు న్యాయాన్ని అందించాలి

**యువ న్యాయవాదుల కు సూచనలు చెసిన జస్టిస్ చంద్రకుమార్**



మంచిర్యాల బ్యూరో, జూలై 05, ప్రజాపాలన: చట్టాలపై అవగాహన కల్పించి ప్రజలకు కోర్టు లో న్యాయం అందించాల్సి బాధ్యత న్యాయవాదులదే నని హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం జిల్లా రిటైర్డ్ జడ్జ్ కె రాజన్న , సీనియర్ న్యాయవాది పేరం రాజయ్య లతో కలిసి మంచిర్యాల పట్టణం లోని జన్మభూమి నగర్ నివాసముంటున్న పేరం అలేఖ్య నటేశ్వర్ అడ్వకేట్ ఆహ్వానం మేరకు పేరం జోష్ణ రాజయ్యఇంటి కి వచ్చారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన యువ న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం అయ్యారు. న్యాయవాదులు కోర్టు లో అనుసరించే విధానాలు , న్యాయమూర్తి ముందు మాట్లాడే పద్దతులను వివరిస్తూ ఆయన రాసిన పుస్తకాలను వారికి బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని పేదవారికి ఉచితంగా న్యాయ సలహాలు సూచనలు చేయాలని అన్నారు. యువ యువ న్యాయవాదులు గ్రామీణ ప్రజలకు తలపై అవగాహన కల్పిస్తూ చైతన్యం తీసుకురావాలన్నారు. కోర్టులో క్లాస్ ఎగ్జామినేషన్ చేసేటప్పుడు పాటించవలసిన విదానాలపై పలు సూచనలు చేశారు. న్యాయస్థానం అంతిమ లక్ష్యం ప్రజలంకు న్యాయం జరగడం కోసమే పని అన్నారు. ఈ సమావేశంలో అడ్వకేట్ కొట్టే నటేశ్వర్ , పి. అలేఖ్య , మాధవి, రాకేష్ , ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సున్నపు వసంతం జన్మదిన వేడుకలు: డిసిసి అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి.





చేవెళ్ల జూలై 5 (ప్రజాపాలన): చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సున్నపు వసంతం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో ని శ్రీ వెంకటేశ్వర ఆలయం నుంచి వేలాది మందితో కార్యకర్తలు అభిమానులు ప్రజలు ర్యాలీగా బయలుదేరి మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాపు జగ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి కెసిఆర్ గార్డెన్ కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ టీపీసీసీ ప్రధాన కరదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి డీసీసీ మాజీ ఉపాధ్యక్షులు ఇప్పుడు మేళం వెంకటస్వామి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తూ ఎప్పుడు ప్రజల మధ్య ఉంటూ సమస్యలు తెలుసుకుని పరిష్కరించే విధంగా నిస్వార్ధంగా పనిచేసే వ్యక్తికీ దేవుని చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. అనంతరం కేకు కట్ చేసి మాలతో శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బండారి శైలజ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్ట మండల అధ్యక్షురాలు దేవర సమత చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి చేవెళ్ల పార్లమెంటరీ ఇంచార్జ్ యాలాల మహేశ్వర్ రెడ్డి వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు వేలాదిగా పాల్గొన్నారు.





## పేదలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి



సైదాపూర్ ప్రజా పాలన జూలై 5: నిరుపేదలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకురావాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి కోరారు. పల్లె పల్లె కు ప్రవీణ న్న ... గడపగడప కు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ప్రవీణ్ రెడ్డి బుధవారం సాయంత్రం సైదాపూర్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు మేలు జరగాలన్న, బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతి సాధించాలన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి తో పాటుగా జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రాఘవులు, జిల్లా అధికార ప్రతినిధి మేకల రవీందర్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్ట పల్లి కిష్టయ్య, మాజీ మండల అధ్యక్షులు పల్లేని రవీందర్ రావు, ఎలబోతారం ఎంపీటీసీ చాంద్ పాషా, మాజీ సర్పంచ్ లు గుండేటి నరేందర్, పోగు రమేష్, జున్నోతుల రాజేందర్ రెడ్డి, దొంత సుధాకర్, సీనియర్ నాయకులు ఆది రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గుండెటి సంపత్, గొడిశాల గ్రామ శాఖ అధ్యక్షులు చిట్యాల చంద్ర మౌళి, గుజ్జులపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జంపాల కరుణాకర్, , ఎక్లాస్ పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మారుపాక తిరుపతి, సోమవారం గ్రామ శాఖ అధ్యక్షులు మీస బీరయ్య, సారాబుడ్ల రాజి రెడ్డి, పల్లే గోపాల్ రెడ్డి, గూల్ల విష్ణు, అనగొని శ్రీనివాస్ గౌడ్, ఏర్రల శ్రీనివాస్, చల్లూరి రవీందర్, బొద్దుల తిరుపతి, మాదం శ్రీనివాస్, నేతుల మధుకర్, అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఈటెల రాజేందర్ కి శుభాకాంక్షలు తెలిపిన ముత్యాల భాస్కర్





ఇబ్రహింపట్నం జూలై తేది 5 ప్రజాపాలన ప్రతినిధి :భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిటీ చైర్మన్ గా నియమితులైన మాజీ మంత్రివర్యులు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నగారిని వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు ముత్యాల భాస్కర్ , బిజెపి సీనియర్ నాయకులు నా నాహిని సత్యనారాయణ రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జక్క రవీందర్ రెడ్డి , ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు బూడిద నర్సింహా రెడ్డి , కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ్ల వేంకటేష్ గౌడ్ .

## పాఠశాల విద్యార్థులు కు నోట్ బుక్స్ పంపిణీ చేసిన సిపిఎం పార్టీ కన్వీనర్ పగడాల యాదయ్య



ఇబ్రహింపట్నం జూలై తేది 5 ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం చెన్నారెడ్డి గూడ గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసిన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కన్వీనర్ పగడాల యాదయ్య డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆర్ స్వామి, డివైఎఫ్ఐ మండల నాయకులు పి. ప్రహలాద్, సీపీఎం పార్టీ మండల నాయకులు పగడాల వెంకటేష్, గ్రామ కార్యదర్శి అంతటి చంద్రయ్య, శాఖ కార్యదర్శులు బెల్లిపండు, గ్యార సబిత, సీఐటీయూ రాష్ట్ర నాయకులు గ్యార పాండు,గ్రామ నాయకులు గ్యార భాస్కర్, జెనిగే పార్వతలు ఎండి మహమ్మద్ పి. ప్రవీణ్, సిహెచ్ పరమేష్, %ం%. శ్రీశైలం , డివైఎఫ్ఐ నాయకులు కళ్యాణ్, లక్ష్మన్, ధాత్త తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో మంత్రి ఎర్రబెల్లికి ఘనస్వాగతం

వరంగల్: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు ఆమెరికా రాజధాని వాషింగ్టర్ డీసీలో ఘన స్వాగతం లభించింది. అయన పలువురు ఎన్ అర్ ఐ లు ఎయిర్ పోర్టు లో స్వాగతం పలికారు. మంత్రి ఎర్రబెల్లి పుట్టిన రోజును పురస్కరించుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. బి అర్ ఎస్ జెండాలు కట్టి, మంత్రిని ఊరేగింపు గా ఆయన బస చేసే హోటల్ వరకు తీసుకెళ్లారు. ఆ కార్యక్రమంలో అక్కడి తెలుగు వారు, బీఆర్ ఎస్ అభిమానులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ స్కూల్ ను సీజ్ చేయాలి: ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్



మంచిర్యాల టౌన్, జూలై 05, ప్రజాపాలన: మందమర్రి లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ ను సీజ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం రోజున ఏర్పాటు చేసిన సమావేశం లో ఎన్ఎస్ఎఫ్ టిబిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు జుమ్మిడి గోపాల్, జాగిరి రాజేష్ లు మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ వాహనం దుబ్బపల్లి వద్ద మితిమీరిన వేగంతో డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతో అదుపు తప్పి రోడ్డు పక్కకు దిగి ఒకవైపు ఒరిగిందని అదృష్టవశాత్తూ బస్సులో పిల్లలు లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదని అన్నారు. ఎలాంటి ఫిట్నెస్ లేని వాహనాలకు అధికారులు అనుమతి ఇవ్వడంతో నే పిల్లలు ప్రాణాలతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు చెలగాటం ఆడుతున్నాయని ఆరోపించారు. లిటిల్ ఫ్లవర్ స్కూల్ యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తూ దోచుకుంటున్నారని విద్యార్థులకు అధిక ఫీజుల కోసం టీసీ, బోనోఫైడ్ సర్టిఫికెట్ లు ఇవ్వడంలో జాప్యం చేస్తూ విద్యార్థుల ఉన్నత చదువులు చదవకుండా అడ్డుకుంటూ రాక్షసానందం పొందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేసి, అట్టి యాజమాన్యాలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజ్ రియంబర్స్మెంట్, విడుదల చేయాలి: ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నవీన్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సురేష్ చారి, జులై 4) : రాష్ట్రంలో పేద, మధ్యతరగతి,విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు సకాలంలో రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నవీన్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న రూ 5,300 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో, మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని, అక్రమంగా నడిపిస్తూ, అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పోరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని, తదితర డిమాండ్లతో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు గద్దెల కిరణ్, సాయి, మానస, అఖిల,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ జన్మదిన వేడుకలు



మేడిపల్లి, జూలై 5 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ శిల్పారామంలో హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ జన్మదిన వేడుకలను నియోజకవర్గం బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, ప్రజలు మధ్యన ఘనంగా జరుపుకున్నారు. తన పుట్టినరోజును పురస్కరించుకుని బొంతు రామ్మోహన్ పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ స్ఫూర్తిగా ఉదయాన్నే బొంతు రామ్మోహన్ తన కుటుంబంతో కలిసి మొక్కలు నాటారు. తన పుట్టినరోజు సందర్భంగా మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా చర్లపల్లి డివిజన్లో ఇటీవల ఆకస్మికంగా మరణించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భూపతి బాలరాజు ఇద్దరు కుమారులైన చరణ్ సాయి, పందు పైచదువులకు అయ్యే మొత్తాన్ని భరిస్తానని బొంతు రామ్మోహన్ ప్రకటించారు. కాగా ఉదయం 9 గంటలకు కుషాయిగూడలోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి భారీ ఊరేగింపుతో హబ్సిగూడ మీదుగా శిల్పారామం చేరుకున్న బొంతురామ్మోహన్ కు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. కుషాయిగూడనుంచి ఉప్పల్ శిల్పారామం వరకు బర్త్ డే విషెస్ చెబుతూ బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున హోర్డింగ్ లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. శిల్పారామంలో బీఆర్ఎస్ అగ్రనేతలు, ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురునేతలు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు బొంతు రామ్మోహన్ కు హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కాబోయే ఉప్పల్ నియోజకవర్గ రథసారథి బీఆర్ఎస్ అంటూ బొంతు రామ్మోహన్ అభిమానులు నినాదాలతో ఉప్పల్ శిల్పారామం మార్మోగిపోయింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జోష్న నాగేశ్వరావు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాల లకు కొమ్ముకాస్తున్న విద్యాశాఖ అధికారులు

### ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు



మంచిర్యాల టౌన్, జూలై 05, ప్రజాపాలన: కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాల లకు కొమ్ముకాస్తున్న విద్యాశాఖ అధికారులు అని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో విద్యార్థి జె ఎ సి ఛైర్మెన్ చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ఎస్ సి ఎస్ టి బీసీ మైనార్టీ విద్యార్థులకు కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తామని చెప్పి ఏళ్లు గడుస్తా ఉన్న నేటి వరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోవడం లేదని, ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నీయామకాలు కూడా చేపట్టకుండా, మరోపక్క ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు నిబంధనల ప్రకారం సౌకర్యాలు లేకున్నా విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ విద్యను మధ్యతరగతి తల్లిదండ్రులకు అందని ద్రాక్ష లాగా చేస్తున్నారని ఆరోపించారు. కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలలు ప్రతి ఏటా పేరెంట్స్ కమిటీ అనుమతి లేకుండా ఫీజులను తమ ఇష్టానుసారంగా పెంచుతూ పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలు, దుస్తులు,స్టేషనరీ సామాగ్రిలను కొనుగోలు చేయాలని, హుకుం జారీ చేసి విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నాయని అన్నారు. ప్రైవేట్ పాఠశాల యాజమానులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం జి ఒ నెం.1 లాంటి జి ఒ లు పాటించకుండా తమకు అనుకూలంగా ఉన్నటువంటి కొన్నింటిని మాత్రం బూతద్దంలో చూపుతూ దోపిడీ చేస్తున్న విద్యాశాఖ అధికారులు అటు పక్క చూడడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్పొరేటు ప్రైవేటు పాఠశాలల విచ్చలవిడి దోపిడీకి కళ్ళెం వేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల పలు ఆందోళన కార్యక్రమాలు చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి సి వి ఎస్ జిల్లా అధ్యక్షులు సల్మాన్ పాషా, టి వి ఎస్ జిల్లా అధ్యక్షులు క్రాంతి, వి జె ఎస్ జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ ఐక్య విద్యార్థి సంఘల నాయకులు వంశీ, ప్రసాద్, సాయి, నవీన్, రాజు, రాకేశ్, హరీశ్, సురేశ్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి

### ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



హుస్నాబాద్ :తెలంగాణ రాష్ట్రంలో హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, సబ్బండ వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. ఈ రోజు వే- సైదాపూర్ మండలం ఎలబోతారం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి డప్పుచప్పులతో మహిళలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. 20 లక్షల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి,20 లక్షల వ్యయంతో నూతన పల్లె దవాఖాన నిర్మాణానికి,5 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి మొత్తం 45 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి భారత రాష్ట్ర సమితి జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం సభలో ఎమ్మెల్యే గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఎలాబోతారం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామని గ్రామంలో మిగిలి ఉన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తానని ఇది మా అమ్మమ్మ గారి ఊరు నాకు ఎంతో అనుబంధం కలిగినదని ఇక్కడ ప్రజలందరూ నా వాళ్లు అని అన్నారు. గ్రామ సర్పంచ్ శిరీష -ముకుంద రెడ్డి కోరిక మేరకు మరియు %ఎజూజూ% సారాబుడ్ల ప్రభాకర్ రెడ్డి అంగీకారం తో ఎల్లబోతరం mptc పరిధి లో గళ్ళ ఎలబోతారం . రాములపల్లి. రాంచంద్రపూర్ మూడు గ్రామాలకు. దళిత బంధు అందరికీ ఇచ్చేందుకు కృషి చేస్తామని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరలో పూర్తిచేసి ఇల్లు లేని నిరుపేదలకు అందరికీ అందిస్తామన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే గారు అందించారు. అనంతరం రాములపల్లి గ్రామంలో భారత రాష్ట్ర సమితి జెండా ఆవిష్కరణ చేసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ సుభాష్ నాయక్' జన్మదిన వేడుకలు

మేడిపల్లి, జులై5 (ప్రజాపాలన ప్రతినిధి):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్ కేతావత్ సుభాష్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుభాష్ నాయక్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నాడు. మంత్రి మల్లారెడ్డి సుభాష్ నాయకులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి మేయర్ క్యాంప్ కార్యాలయంలో సుభాష్ నాయక్ ను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఇతర కార్పొరేటర్లు, స్థానిక నాయకులు,రెండవ డివిజన్లోని వివిధ కాలనీల అధ్యక్ష,కార్యదర్శులు, అభిమానులు,ప్రజలు సుభాష్ నాయక్ ను సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తన జన్మదిన సందర్భంగా అమ్మ ఒడి అనాధాశ్రమంలోని సుమారు 50 మంది చిన్నారులకు అన్నదానం నిర్వహించి,వారికి నిత్యవసర సరుకులను అందించారు. భవిష్యత్తులో కూడా అనాధాశ్రమానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుభాష్ నాయక్ మాట్లాడుతూ చిన్నారుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని,మంత్రి మల్లారెడ్డి మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆశీర్వాదాలు తీసుకోవడం మర్చిపోలేని అనుభూతి అని అన్నారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని కార్పొరేటర్ సుభాష్ నాయక్ అన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన జడ్పీ చైర్మన్ లింగాల



బోనకల్, జులై ఐదు ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందపురం(ఏ) అళ్ళపాడు గ్రామాలలో సీసీ రోడ్ లకు బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మంజూరు చేసినటువంటి ప్రతి గ్రామపంచాయతీకి 10 లక్షలలో భాగంగా బుధవారం గోవిందపురం (ఏ), ఆళ్ళపాడు గ్రామంలో మండల ప్రజా ప్రతినిధులు, సర్పంచులతో కలిసి 20 లక్షల రూపాయలు అంచనా గల సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, గోవిందాపురం (ఏ) గ్రామ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు, ఆళ్లపాడు గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ,నాయకులు పారా ప్రసాద్, తమ్మారపు బ్రహ్మయ్య, గద్దల వెంకటేశ్వర్లు,వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకం దరఖాస్తు వివరాలను త్వరలోనే తెలియజేస్తాం

### జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



ఆసిఫాబాద్ జిల్లా జూలై 5 (ప్రజాపాలన, ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం కొరకు దరఖాస్తు చేసుకునేందుకు విధి విధానాలు, వివరాలను త్వరలోనే తెలియజేస్తామని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహలక్ష్మి పథకం కొరకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వము నుండి విధివిధానాలు రాలేదని, దరఖాస్తు ఫారం నమూనా ప్రభుత్వం ప్రకటించిన తర్వాత ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలో ప్రకటన ద్వారా తెలియజేస్తామని, అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి అప్పటివరకు వేచి ఉండి సహకరించాలని కోరారు.

## పుట్టినరోజు సందర్భంగా మంత్రి మల్లారెడ్డి ఆశీర్వాదం తీసుకున్న కార్పొరేటర్ సుభాష్ నాయక్



మేడిపల్లి, జూలై 5 (ప్రజాపాలన ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా కార్మిక శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి, కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిచ్చి కుక్కదాడిలో బాలుడికి తీవ్ర గాయాలు



శంకరపట్నం జూలై 05 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశవపట్నంకి చెందిన గూళ్ల భానుతేజ(8) అను బాలుడ్ని బుధవారం పిచ్చికుక్క దాడి చేసి గాయపరచగా కుడి కన్ను భాగంలో తీవ్రంగా గాయాలయ్యాయి. మెరుగైన వైద్య చికిత్స కోసం జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, బాలుడు చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడి వైద్యకర్చుల నిమిత్తం అర్థిక సహాయం కోరుతున్నారు. ఇటీవల గ్రామంలో కుక్కల దాడులు రోజురోజుకీ పెరిగిపోతున్నప్పటికీ దీనిపై గ్రామపంచాయతీ పాలకవర్గం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 06, జులై 2023

## ఓటు బ్యాంకు రాజకీయాలు ఎవరివి?

'ఇవాళ దేశంలో ఉమ్మడి పౌర స్మృతి(యుసిసి) పేరిట ప్రజలను రెచ్చగొట్టడాన్ని మనం గమనిస్తున్నాం. ఒక్కొక్క వర్గానికీ ఒక్కో చట్టం అమలులో ఉండడం సరైంది కాదు. ఒక కుటుంబ సభ్యుడికి ఒక చట్టం, మరో కుటుంబ సభ్యుడికి మరో చట్టం ఉంటే ఇల్లు ఎలా నడుస్తుంది. దేశం ఎన్నాళ్లీ ఈ ద్వంద్వ విధానాలను సహించాలి.. అందరికీ సమాన హక్కులు ఉండాలని రాజ్యాంగం నిర్దేశించింది కదా..' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ భోపాల్‌లో అన్నారు. భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడానికి చారిత్రక ప్రాధాన్యమున్నది. ఉమ్మడి పౌర స్మృతిని బిజెపి గత కొన్ని దశాబ్దాలుగా సమర్థిస్తూనే ఉన్నది. 1998, 2019 ఎన్నికల మేనిఫెస్టోల్లో బిజెపి ఈ అంశాన్ని చేర్చింది. అయోధ్యలో రామమందిర నిర్మాణం, కశ్మీర్‌లో 370 అధికరణ రద్దుతో పాటు దేశమంతటా యూసీసీని అమలు చేయాలని బిజెపి ఏనాటినుంచో చెబుతూ వస్తోంది. 2014లో మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడు అంశాలపై దృష్టి కేంద్రీకరించారు. దాని ఫలితంగా అయోధ్యలో రామమందిర నిర్మాణం సఫలీకృతమైంది. కశ్మీర్‌లో 370 అధికరణను రద్దు చేశారు. ఇక మిగిలింది ఉమ్మడి పౌర స్మృతి మాత్రమే. అందుకే ప్రజలకు బిజెపి ఇచ్చిన ఈ వాగ్దానాన్ని నెరవేర్చాలని మోదీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉండడంలో ఆశ్చర్యం లేదు. ఉమ్మడి పౌర స్మృతి రాజ్యాంగ స్వప్నం. పౌరులందరికీ ఒకే స్మృతి ఉండాలని రాజ్యాంగ సభలో అంబేడ్కర్ స్పష్టంగా వాదించారు. కెఎం మున్షీ, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ కూడా ఈ దిశలో తమ వాదనలు వినిపించారు. ఆ తర్వాత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల ప్రకారం 44వ అధికరణ క్రింద దేశమంతటా ఉమ్మడి పౌర స్మృతిని అమలుచేయాలని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఆ విషయాన్ని పట్టించుకోలేదు. హిందూ ముస్లింలను వేరు చేయాలనే బ్రిటిష్ వారి 'విభజించి పాలించు' సిద్ధాంతాన్ని కాంగ్రెస్ అనుసరించి ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంది. స్వాతంత్ర్యం తర్వాత హిందువులు, బౌద్ధులు, జైనులు, సిక్కు మతస్థులకు వర్తింపచేసేందుకు చట్టాలు చేసినప్పటికీ క్రైస్తవులు, ముస్లింలకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. 1985లో షాబానో కేసులో పౌరులందరికీ వారి మతపరమైన కార్యకలాపాలతో సంబంధం లేకుండా కొన్ని హక్కులు సార్వత్రకంగా ఉండాలని, చట్టాలన్నీ అందరికీ సమానంగా వర్తింపచేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ఈ అంశం తెర ముందుకు వచ్చింది. భార్యలు, పిల్లలు, తల్లిదండ్రులను సంరక్షించాలన్న విషయంలో దేశంలో ఉన్న పౌరులందరికీ వారి మతంతో ప్రమేయం లేకుండా అఖిల భారత క్రిమినల్ కోడ్ నిబంధనలు వర్తిస్తాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతేకాక ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయాలని ఆదేశించింది. కాని షాబానో కేసులో సుప్రీంతీర్పును రద్దు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్‌లో చట్టం చేసింది. ముస్లింల జీవితాలను అఖిలభారత పర్సనల్ లా బోర్డు అనే ప్రైవేట్ సంస్థకు వదిలి వేసి వారి మత భావోద్వేగాలను కాంగ్రెస్ తన రాజకీయాలకు ఉపయోగించుకుంది. మనం భారతదేశాన్ని లౌకిక రాజ్యంగా చెప్పుకుంటాం. అన్ని మతాల వారు చట్టం ముందు సమానులే అయినప్పుడు మాత్రమే ఈ లౌకిక రాజ్యం ఆచరణ సాధ్యం అవుతుంది. బహుభార్యాత్వం ఒక మతం వారికి కూడదని చట్టం చేసినప్పుడు ఇతర మతస్థులకు ఆ విషయంలో ఎందుకు స్వేచ్ఛనివ్వాలి? తల్లిదండ్రుల ఆస్తి పొందే విషయంలో కుమారుడు, కూతురుకు సమాన హక్కులుండాలనే నిబంధన సకల మతస్థులు ఎందుకు పాటించకూడదు? మత పరమైన సంప్రదాయాలు, పూజా విధానాలు, పద్ధతులు, ఆచార వ్యవహారాలతో నిమిత్తం లేకుండా అన్ని మతాలవారు మానవ విలువలను సమానంగా పాటించడం ఆధునిక సమాజంలో అత్యావశ్యకం. ఒక వర్గం ఆధునికంగా, ప్రగతిశీలంగా ఎదుగుతూ పోతుంటే మరో వర్గం అనాగరిక, ఆటవిక పద్ధతులను అనుసరిస్తుండడం సరైనదేనా?సుప్రీంకోర్టు షాబానో కేసు విషయంలోనే కాదు, ఆ తర్వాత ఎన్నోసార్లు ఈ విషయం స్పష్టం చేసింది. ఎక్కువ మందిని పెళ్లి చేసుకునేందుకు ఇస్లాంలోకి మారడాన్ని సుప్రీంకోర్టు 1995లో సరళా ముద్గల్ కేసులో నిషేధించింది. ఉమ్మడి పౌర స్మృతి ఉంటే ఇలాంటి దుష్పరిణామాలు ఆగిపోతాయని, ప్రజలను మార్పును అంగీకరించే దిశలో చైతన్యపరచాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఏ మతం వారికీ తమ ఇష్టానుసారం వ్యవహరించే హక్కు లేదని, అటువంటప్పుడు చట్టాలు, న్యాయస్థానాలు ఎందుకని సుప్రీం 2015లో స్పష్టం చేసింది. అంతేకాదు, ప్రాథమిక హక్కులు, స్త్రీపురుష సమానత్వం, గౌరవంగా జీవించే హక్కుకు అనుగుణంగానే మతపరమైన స్వేచ్ఛ ఉండాలని సుప్రీంకోర్టు 2018లో భారత యువ న్యాయవాదుల సంఘం కేసులో స్పష్టం చేసింది. ప్రజల ప్రాథమిక హక్కులకూ, వ్యక్తుల మతసంప్రదాయాలకూ సంఘర్షణ ఏర్పడినప్పుడు ప్రాథమిక హక్కులకే ప్రాధాన్యత నీయాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. విడాకులు, వారసత్వం, దత్తత, సంరక్షణ తదితర అంశాల విషయంలో ప్రజలందరికీ సమానమైన హక్కులు ఎందుకు ఉండకూడదు? అని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. రాజ్యాంగం ప్రజలందరికీ ఉమ్మడి పౌర స్మృతి ఉండాలని నిర్దేశించిందని, ఈ అంశంపై 22వ లా కమిషన్‌కు నివేదిస్తామని ప్రభుత్వం 2022 అక్టోబర్‌లో సుప్రీంకోర్టుకు నివేదించింది. అయినప్పటికీ గత మూడేళ్లుగా సుప్రీంకోర్టు ప్రజల మత హక్కులు, వ్యక్తిగత చట్టాల గురించి ప్రశ్నిస్తూనే ఉన్నది. శబరిమల కేసు విషయంలో ప్రజల మతపరమైన స్వేచ్ఛ గురించి అనేక అంశాలు తెరమీదకు వచ్చాయి. చివరకు 22వ లా కమిషన్ ఉమ్మడి పౌర స్మృతిపై ప్రజల అభిప్రాయాలను ఆహ్వానిస్తూ నోటీసు జారీ చేసింది. భారతదేశంలో పాలన రాజ్యాంగంలో వేళ్లూనుకుని ఉన్నదని, ఏ మత గ్రంథంలో లేదని కాంగ్రెస్ గ్రహించలేకపోయింది. రాజ్యాంగంలో నిర్దేశించినట్లు మతంతో నిమిత్తం లేకుండా అందరూ సమానమే అయినప్పటికీ ప్రజల ప్రాథమిక హక్కులను పరిరక్షించడంలో కాంగ్రెస్ విఫలమైంది. మోదీ ప్రభుత్వం మతంతో నిమిత్తం లేకుండా ప్రజలందరూ తమ హక్కులను సమానంగా అనుభవించేలా చూసేందుకు కృతనిశ్చయంతో ఉన్నది. అందుకే మోదీ సర్కార్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ అందరికీ సమాన హక్కులు ప్రసాదించేందుకు కృషి జరుగుతునే ఉన్నది. అందులో భాగంగానే ఆయన ముస్లిం మహిళలను త్రిపుల్ తలాఖ్ సంప్రదాయం నుంచి విముక్తి చేశారు. రాజ్యాంగం, ప్రజాస్వామిక సూత్రాల విషయంలో మోదీ ప్రభుత్వం ఎలాంటి రాజీపడే ప్రసక్తి లేదు. కాని కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ, ఎంఐఎం, వైసీపీ బిఆర్ఎస్ లాంటి పార్టీలు ముస్లింల బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతూనే ఉన్నాయి. లా కమిషన్ ముందు ఈ పార్టీలు ఎలాంటి అభిప్రాయం చెప్పలేదు. అసలు లా కమిషన్ ఈ విషయం పరిశీలించడాన్నే కాంగ్రెస్ తప్పు పట్టింది. ఈ దేశంలో ఎవరు ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నట్లు? ఎవరు ప్రజలను మతాలవారీగా విభజిస్తున్నట్లు?

## పోలీసు దురాగతం : ఫ్రెంచి నిరసనలు !




పశ్చిమ దేశాలలో అమెరికా తరువాత ఫ్రాన్స్‌లోనే పోలీసుల చేతుల్లో ఎక్కువ మంది మరణిస్తున్నారు. ఉక్రెయిన్ సంక్షోభం, ఆర్థిక దిగజారుడు పరిణామాలు, వలసదారుల అంశాల మీద ఐరోపా దేశాల్లో పరిస్థితి దిగజారుతోంది. ఇటువంటి స్థితిలో జనంలో ఉన్న అసంతృప్తి... ఇలాంటి ఉదంతాలు జరిగినపుడు ఊహించని రీతిలో వెల్లడౌతుంది. ఫ్రాన్స్ ఆందోళనకు పూర్వరంగమిదే. నహేల్ హత్య ఊహించని ఉదంతమైనా దానికి ప్రతికూల స్పందన గూడు కట్టుకున్న అసంతృప్తికి నిదర్శనం. అల్జీరియా–మొరాకో సంతతికి చెందిన 17 సంవత్సరాల నహేల్ అనే కుర్రవాడు ట్రాఫిక్ సిగల్ నిబంధనలను ఉల్లంఘించాడంటూ పోలీసులు గుండెల మీద కాల్చి చంపిన దురంతం ప్రస్తుతం ఫ్రాన్స్‌ను ఊపివేస్తున్నది. జూన్ 27న పారిస్ శివార్లలోని నాన్‌తెరేలో ఈ దారుణం జరిగింది. ఇరవై తొమ్మిదవ తేదీన అంత్యక్రియల సందర్భంగా దేశమంతటా ఆగ్రహించినవారి తీవ్ర నిరసనలు, దాడులు కొనసాగుతున్నాయి. మధ్యేవాద, వామపక్ష పార్టీలు, శక్తులు ఈ ఉదంతాన్ని ఖండించాయి, నిరసనలో పాల్గొన్నాయి. ఒక మేయరు ఇంటి మీద తగులబడుతున్న కారును తోలి దాడికి పాల్పడ్డారంటే జాతి వివక్ష ఎలాంటి పరిస్థితికి దారి తీస్తుందో వెల్లడించింది. మైనారిటీల పట్ల దేశంలో ఉన్న జాతివివక్ష గురించి మరోసారి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఆందోళన రెండో వారంలోకి ప్రవేశించింది. ఉదయం ఎనిమిది గంటలపుడు మెర్సిడెజ్ కారు నడుపుతున్న నహేల్ ఒక స్టాప్ వద్ద ఉన్న ఇద్దరు పోలీసుల మీద దురుసుగా కారును పోనిచ్చేందుకు చూశాడనే కథనాలు వెలువడ్డాయి. అది వాస్తవం కాదని, వారిద్దరూ కారు పక్కనే ఉన్నట్లు, కారు కదలక ముందే ఒక పోలీసు కారులో ఉన్న నహేల్ మీద తుపాకి గురిపెట్టినట్లు కొన్ని వీడియోలు సామాజిక మాధ్యమంలో దర్శనమిచ్చాయి. కాల్పులు జరిపిన తరువాత అదుపుతప్పిన కారు సమీపంలోని ఒక స్థంభాన్ని ఢకొట్టి ఆగింది. 'నీ తలలో బుల్లెట్ దిగుతోంది' అన్న మాటలు వినిపించినట్లు ఒక టీవీ ఛానల్ పేర్కొన్నది. కాల్పులు జరిపినపుడు నహేల్‌తో పాటు కారులో మరో ఇద్దరు ఉన్నారని వారిలో ఒకడు పోలీసులతో మాట్లాడినట్లు, మరొకడు కారు దిగి పారిపోయినట్లు చూసిన వారు చెబుతున్నారు. కాల్పులు జరపటానికి ముందు బస్సులు వెళ్లే మార్గంలో పోతున్న కారును ఇద్దరు పోలీసులు మోటారు సైకిళ్ల మీద వెంబడించి ఆపేందుకు చూడగా నహేల్ కారును ఆపలేదు, కొంత దూరం వెళ్లిన తరువాత ట్రాఫిక్ కారణంగా నిలపాల్సి వచ్చింది. వెనుకనే వచ్చిన పోలీసుల్లో ఒకడు కారు పక్కకు వచ్చి కాల్పులు జరిపాడు. ఈ తీరుతో జనంలో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. చైనా పర్యాటకులు వెళుతున్న బస్‌పై జరిగిన దాడి తరువాత అనేక దేశాలు తమ పౌరులను హెచ్చరిస్తూ ఫ్రాన్స్ వెళ్లవద్దని సలహా ఇచ్చాయి. గత వారం రోజులుగా దేశమంతటా వేలాది మంది సాయుధ పోలీసులను మోహరించి హింసాకాండను ఆపేందుకు పూనుకున్నారు. వేలాది మందిని అరెస్టు చేశారు. హింసాకాండకు పాల్పడుతున్న వారు తన మనవడి మరణాన్ని సాకుగా చూపుతున్నారని అమ్మమ్మ నాదియా ఒక టీవీలో చెప్పింది. ఆందోళనలు విరమించాలని కోరింది. నహేల్ ఉదంతం ఇలాంటి పరిస్థితిని ఎందుకు సృష్టించిందన్నది ప్రశ్న. 2020లో అమెరికాలోని మినియాపోలిస్ పట్టణంలో పోలీసులు జార్జి ఫ్లాయిడ్ అనే నల్లజాతి యువకుడిని ఊపిరాడకుండా చేసి చంపిన తీరును చుట్టుపక్కల ఉన్నవారు తీసిన వీడియో సంచలనంగా మారి ఆందోళనకు దారితీసింది. నహేల్‌ను కాల్చి చంపుతున్న వీడియో కూడా అలాంటి ప్రతిస్పందననే కలిగించింది. 2005లో పోలీసులు వెంటాడినపుడు ప్రమాదానికి గురై ఇద్దరు మరణించినపుడు దేశమంతటా మూడు వారాల పాటు తీవ్ర ఆందోళనలు జరిగాయి. ఆ తరువాత ఇప్పుడు అదే మాదిరి ఫ్రాన్సులోని మైనారిటీలు ఆందోళనకు పూనుకున్నారు. ఫ్రెంచి పోలీసుల దుర్మార్గపూరిత వైఖరి, జాతి వివక్ష తీరుతెన్నులకు ఈ ఉదంతాలు నిదర్శనం. నెలల తరబడి సాగిన పెన్షన్ సమ్మెలు, ఇతర ఆందోళనలతో అట్టుడికిన ఫ్రాన్స్‌లో అధికారాన్ని నెట్టుకువస్తున్న మాక్రాన్ ప్రభుత్వానికి తాజా ఆందోళనతో ఎదురైన సవాలు అత్యంత తీవ్రమైనది. అందుకే బ్రసెల్స్‌లో జరుగుతున్న ఒక సమావేశం నుంచి మాక్రాన్ ముందుగానే స్వదేశానికి చేరుకున్నారు. అంతేగాక, జర్మనీ పర్యటన వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. పెన్షన్ సంస్కరణలకు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతున్న సమయంలో బ్రిటన్ రాజు చార్లెస్ కూడా ఈ ఏడాది ప్రారంభంలో ఫ్రెంచి టూర్‌ను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. మన దేశంలోని మణిపూర్‌లో పరిస్థితి ఎంతగా దిగజారిందో తెలిసిందే. శాంతిగా ఉండాలని కనీసం ప్రధాని నరేంద్ర మోడీ నోటి వెంట ఒక్క ముక్క రాలేదు, స్వయంగా పరిస్థితిని తెలుసుకొనేందుకు అక్కడకు వెళ్లలేదు. తమ రాష్ట్రంలో శాంతి నెలకాల్పాలని కోరుతూ ఢిల్లీ వచ్చిన ఆ రాష్ట్రానికి చెందిన వివిధ పార్టీల ప్రతినిధులను కూడా కలుసుకొనేందుకు అవకాశం ఇవ్వలేదు. అమెరికా, ఈజిప్టు వెళ్లి సుభాషితాలు చెప్పి వచ్చారు. సాధారణ పరిస్థితులను నెలకొల్పేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించేందుకు ఫ్రెంచి అధ్యక్షుడు మాక్రాన్ మంగళవారం నాడు దేశంలోని 220 మంది మేయర్లతో (స్థానిక సంస్థల అధిపతులు) సమావేశం కానున్నట్లు వార్తలు వచ్చాయి. అల్జీరియా ఫ్రెంచి వలసగా ఉన్న కాలంలో ఫ్రెంచి దళాలు జరిపిన దారుణ మారణకాండలు ఇప్పటికీ గుర్తుకు వస్తాయి. అనేక మంది అల్జీరియన్లు ఫ్రాన్స్‌లో స్థిరపడ్డారు. అలాంటి కుటుంబానికి చెందిన వాడే గత నెలలో పోలీసుల చేతిలో మరణించిన నహేల్. వలస వచ్చిన ఆఫ్రికా అరబ్బులు, ఇతరులు అంటే ఫ్రెంచి అధికార యంత్రాంగానికి చిన్న చూపు, నేరగాళ్లుగా చూస్తారు. వారితో మమేకం కావటానికి బదులు దమనకాండ ప్రదర్శిస్తారు. అందుకే వారు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో తరచూ వివాదాలు జరుగుతుంటాయి. పశ్చిమ దేశాలలో అమెరికా తరువాత ఫ్రాన్స్‌లోనే పోలీసుల చేతుల్లో ఎక్కువ మంది మరణిస్తున్నారు. ఉక్రెయిన్ సంక్షోభం, ఆర్థిక దిగజారుడు పరిణామాలు, వలసదారుల అంశాల మీద ఐరోపా దేశాల్లో పరిస్థితి దిగజారుతోంది. ఇటువంటి స్థితిలో జనంలో ఉన్న అసంతృప్తి ఇలాంటి ఉదంతాలు జరిగినపుడు ఊహించని రీతిలో వెల్లడౌతుంది. ఫ్రాన్స్ ఆందోళనకు పూర్వరంగమిదే. నహేల్ హత్య ఊహించని ఉదంతమైనా దానికి ప్రతికూల స్పందన గూడు కట్టుకున్న అసంతృప్తికి నిదర్శనం. ఇటీవలి కాలంలో ఫ్రెంచి అధినేత మాక్రాన్ తమకు మరింత వ్యూహాత్మక స్వయం నిర్ణయాధికారం ఉండాలని, ప్రపంచ వ్యవస్థలో బహుళ నాయకత్వం ఉండాలని గట్టిగా చెబుతున్నారు. ఇది అమెరికా గురించే అన్నది స్పష్టం. మాక్రాన్‌ను దారిలోకి తెచ్చుకొనేందుకు పెత్తందారీ ఏకఛత్రాధిపత్యం చెలాయించాలని చూస్తున్న శక్తుల హస్తం కూడా తాజా కొట్లాటల వెనుక ఉండవచ్చని కొందరు అనుమానిస్తున్నారు. అమెరికాకు నచ్చని వైఖరిని తీసుకున్నపుడల్లా ఫ్రాన్స్‌లో కొట్లాటలు జరగటాన్ని బట్టి ఇలా అనుమానించాల్సి వస్తోందని చెబుతున్నారు. అందువలన ఇది ఒక్క ఫ్రాన్స్‌కే కాదు, ఐరోపా సమాఖ్యకు, దేశాలకు ఒక హెచ్చరిక అని చెప్పవచ్చు. ఐరోపాలో ఇటీవలి కాలంలో ముస్లిం వ్యతిరేక వైఖరితో ఉన్న పచ్చిమితవాద శక్తులు రెచ్చిపోతున్నాయి. ఫ్రాన్స్ కొట్లాటల్లో పాల్గొన్నది వలస వచ్చిన లేదా ఎప్పటి నుంచో అక్కడ స్థిరపడిన ముస్లింలు, అరబిక్ లేదా ఆఫ్రికన్ దేశాల నుంచి వలస వచ్చిన వారని చెబుతున్నారు. తాజా పరిణామాల గురించి మీడియాలో చర్చ జరుగుతున్నది. ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే పోలీసులకు మరింత శిక్షణ అవసరమని, జాతి వివక్ష అంశాన్ని పరిష్కరించాలని, పేదలు–ధనికుల మధ్య పెరిగిన అంతరాన్ని తగ్గించాలని, నిరుద్యోగం పెరుగుదల గురించి సూచనలు చేస్తున్నారు. నిజానికి ఇవి కొత్తవి కాదు. ఎప్పటి నుంచో ఉన్నవే. ప్రపంచీకరణ తెచ్చిన సంక్లిష్ట సమస్యలు ఏడాదికేడాది పెరుగుతున్నాయి. అమెరికా, ఐరోపా ధనిక దేశాలు ప్రపంచీకరణ క్రమంలో ఉత్పత్తి ఖర్చు అధికంగా ఉందనే కారణంతో ఇతర దేశాల నుంచి పారిశ్రామిక వస్తువులను దిగుమతి చేసుకొని సేవారంగం మీద కేంద్రీకరించాయి. ఈ విధానంతో నిరంతర వృద్ధి సాగదని తేలింది. ప్రపంచ అభివృద్ధిలో అసమతూకానికి దారి తీసింది, ప్రపంచీకరణకు వ్యతిరేకతను పెంచింది. కరోనా, ఉక్రెయిన్ సంక్షోభం సమస్యల తీవ్రతను వేగతరం కావించింది. ఆర్థిక మందగమన ప్రతికూల పర్యవసానాలు పేద, మధ్య తరగతి మీద భారాలను మోపుతున్నాయి. స్థిరమైన ఉపాధి, అవసరాలకు అనుగుణంగా పెరిగే రాబడి, కుటుంబ జీవనం సంతోషంగా ఉంటుందనే అంశాల మీద ఆశలను తుంచివేస్తున్నది. వీటికి జాత్యహంకారం కూడా తోడైతే ఇక చెప్పనవసరం లేదు. గడచిన ఐదు దశాబ్దాల్లో ప్రపంచీకరణ తెచ్చిన మార్పు ఫ్రాన్సులోనూ ఇతర పశ్చిమ దేశాల్లోనూ అనేక పరిణామాలు, ఉద్యమాలు, ఆందోళనలకు దారి తీసింది. పెట్టుబడిదారీ విధానం విఫలమైందనే అభిప్రాయం రోజురోజుకూ బలపడటానికి దారితీస్తోంది. గత రెండు దశాబ్దాల్లో ఏ నేతా ఎదుర్కోనటువంటి తీవ్ర సవాలును మాక్రాన్ ఎదుర్కొంటున్నట్లు కొందరు విశ్లేషించారు. పార్లమెంటులోని 577 స్థానాలకు గాను మాక్రాన్ నాయకత్వంలోని రినైజాన్స్ పార్టీకి 251 సీట్లే ఉన్నాయి. రెండవ సారి ఎన్నికైనపుడు సంపూర్ణ మెజారిటీ రాకపోవటంతో ద్వితీయ రౌండ్‌లో మితవాది మారినే లీపెన్ మీద 58 శాతం ఓట్లతో గెలిచాడు. మరో నాలుగు సంవత్సరాలు అధికారంలో కొనసాగేందుకు పార్లమెంటులో ప్రతిపక్షాల సహకారంతోనే గట్టెక్కే అవకాశం ఉంది. వచ్చే ఏడాది జరగనున్న పారిస్ ఒలింపిక్స్ సందర్భంగా శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా మక్రాన్ ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

## ప్రశ్నా - పరాభవమా ?

'ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయి. ఈ దాడులను ప్రశ్నించిన వారి నోళ్ళు నొక్కుతున్నారని హక్కుల సంఘాల వారు అంటున్నారు. దీనికి మీ సమాధానం ఎంత మరిచిపోదామన్నా, మరువడం కుదరడం లేదు. పగలైనా, రేయైనా, కలలో ఉన్నా, మెలకువలో ఉన్నా అదే చిత్రం విచిత్రంగా పదే పదే కళ్ళ ముందు త్రిడి ఎఫెక్టుతో తారట్లాడుచున్నదే.

అధినేతగా ఎక్కడా, ఏనాడూ పత్రికా సమావేశం పెట్టని మేము, ఇప్పుడు ఇలా కన్నంలో దొంగలా పట్టుబడవలసి వచ్చిందే.

మయసభ నందు భంగపడిన సుయోధనుని చూసి పాంచాలి పక్కున నవ్వినట్టు, అమెరికా జర్నలిస్టు సబ్రినా సిద్దిఖీ సంధించిన ప్రశ్న మా పతనానికి ఓ కారణం కాదు కదా? ఏమా విధి వైపరీత్యము?

అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ మా గౌరవార్థం ఇచ్చిన విందుకు మేమేల పోవలె. పోయితిమి పో. వారితో కలసి వైట్‌హౌస్ ఒత్తిడి మేరకు ఈ విలేకరుల సమావేశమునకు మొహమాటముతో ఏల అంగీకరించవలె. అంగీకరించితిని పో. ఆ సమావేశమునకు సదరు సబ్రినా సిద్దిఖీ ఏల రావలె? వచ్చినది పో. రాజకీయ వ్యవస్థకే ఆయువుపట్టు వంటి ఆ ప్రశ్ననే ఏల సంధించవలె.

ఊహించని ప్రశ్నకు మా నుండి లిప్తపాటున వచ్చిన సమాధానం.

'అలా అంటున్నారా. ఆశ్చర్యపోతున్నాను. ప్రజలు అడగరే. భారత్ ప్రజాస్వామ్య దేశం. భారత్ –అమెరికా డిఎన్ఎ లోనే ప్రజాస్వామ్యం ఉంది. ప్రజాస్వామిక విలువల్లో కుల మత వయోబేధపరంగా భారతదేశంలో వివక్షలేదు.'

మా హృదయమేగా ఆ మాటలు మాట్లాడింది. పైపై పెదాలు కాదుగా. అయినా ఆ క్షణాన మా ముఖమెందుకు అంతగా పాలిపోయింది. దర్పణంలేక పోయినా వివర్ణమైన మా మోము మాకు స్పష్టంగా గోచరించిందే. అవును మా అంతరంగానికి అందని పరిణామమేదో జరుగుతున్నది.

ఇంతకీ ఆమె ఎవరు? పాకిస్తాన్ మూలాలు ఉన్న అమెరికా వాసి. వాషింగ్టన్, గార్డియన్ పత్రికల్లో పనిచేసిన ఘన అనుభవమున్ననేమి? ఆమె స్త్రీయే. అవును స్త్రీయే. ఒక పక్క పాకిస్థానీ మూలాలు. మరో పక్క స్త్రీ. ఈ రెండు కారణాలు చాలు. మా అనుచరగణం వెంటబడి వేధించడానికి. హా..హా..హా...!

మా వారు ప్రభువును మించిన ప్రభు భక్తులని ఆమె ఎరుగరుగాక ఎరుగరు. వారి వికృత విశ్వరూపం చూసి ఎందరెందరో తోకముడిచి మా పంచకు చేరి మా భజన చేసినవారే.

మా భీకర సహచర గణం సాటిలేని అద్వితీయ బూతు పంచాంగంతో ట్రోలింగ్ చేస్తూ ఎవ్వరిపైనైనా ఇట్టే లంఘించగలదు. ఈ అంశంలో వారి సృజనశీలత అపారమైనది సుమా. మాపై విమర్శలు సంధించిన వారిని పుర్రెకు తోచినట్టు అనడం లేదా మేం వినడం లేదా.

కానీ ఇది ఏమి? ఎంతగా సమర్థించు కుందామనుకున్నా కొంగున కట్టిన నిప్పువలె మమ్ములను ఈ అంశము వదలక లోలోన దహించుచున్నదేమి.

## ఒక్కపోస్టుతో అభిమానుల్లో జోష్ పెంచిన పంత్

బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలోని జిమ్‌లో పంత్ వర్కవుట్లు చేస్తున్నాడు. ఈ మేరకు ఓ ఫోటోను పంత్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. అందులో 'లెజెండరీగా ఉండండి' అనే కొటేషన్ ఉంది. అంతేకాకుండా 'ధన్యవాదాలు చెప్పే మనసే అతి గొప్పది. అలాంటిదే ఉండాలి' అంటూ ఓ క్యాప్షన్ తగిలించాడు. దీంతో నువ్వు ఒక లెజెండ్ అని పంత్‌ను ఉద్దేశిస్తూ అభిమానులు ట్వీట్లు చేస్తున్నారు.కారు ప్రమాదంలో గాయపడిన టీమిండియా యువ క్రికెటర్ రిషబ్ పంత్ వేగంగా కోలుకుంటున్నాడు. ఇటీవల చేతికర్ర, ఇతరుల సాయం లేకుండా మెట్లు ఎక్కిన ఫోటోలను పంత్ పోస్ట్ చేయగా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తాజాగా బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలోని జిమ్‌లో పంత్ వర్కవుట్లు చేస్తున్నాడు. ఈ మేరకు ఓ ఫోటోను పంత్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. అందులో 'లెజెండరీగా ఉండండి' అనే కొటేషన్ ఉంది. అంతేకాకుండా 'ధన్యవాదాలు చెప్పే మనసే అతి గొప్పది. అలాంటిదే ఉండాలి' అంటూ ఓ క్యాప్షన్ తగిలించాడు. దీంతో నువ్వు ఒక లెజెండ్ అని పంత్‌ను ఉద్దేశిస్తూ అభిమానులు ట్వీట్లు చేస్తున్నారు. పంత్ త్వరగా కోలుకుని మైదానంలోకి అడుగుపెట్టాలని అభిప్రాయపడుతున్నారు. ఈ ఏడాది జరిగే వన్డే ప్రపంచకప్‌లో పాల్గొని అదిరిపోయేలా ఆడాలని ఆకాంక్షిస్తున్నారు.కాగా కొన్ని రోజుల క్రితం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీకి వెళ్లిన రిషబ్ పంత్ అక్కడ రిహాబిలేషన్‌లో ఉన్నాడు. ఆపరేషన్ నుంచి డిశ్చార్జి అయిన తర్వాత అతడు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటున్నాడు. అభిమానులతో అనేక ముచ్చట్లను షేర్ చేసుకుంటున్నాడు. గత ఏడాది డిసెంబరులో రోడ్డు ప్రమాదానికి గురైన పంత్ ఇప్పటివరకు బ్యాట్ పట్టుకోలేదు. రోడ్డు ప్రమాదం కారణంగా ఈ ఏడాది జరిగిన ఐపీఎల్‌లో కూడా పంత్ ఆడలేకపోయాడు. ఇంగ్లండ్ వేదికగా జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్‌కు కూడా దూరమయ్యాడు. ఈ నేపథ్యంలో ప్రపంచకప్‌లోగా పంత్ కోలుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. మొత్తానికి పంత్ ఒక్క పోస్టుతో అభిమానుల్లో జోష్ నింపాడనే చెప్పాలి.

# మామూళ్ళ మత్తు కమ్మిందా..!

(మొదటిపేజీ తరువాయి)





పలాన విద్యాసంస్థల్లో లోపాలు ఉన్నాయని ఫిర్యాదులు చేశారు. ఐనా సంబంధించిన అధికారులు పట్టించుకోక పోవడం దురదృష్టకరం.

**ఫీజుల దోపిడీని నియంత్రించడంలో విఫలం**

గతేడాది కన్నా ఈ విద్యా సంవత్సరం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు 10 నుంచి 30 శాతం వరకు ఫీజులను పెంచాయి. దీనికితోడు పుస్తకాలు, నోటు పుస్తకాల రేట్లు 20 శాతం పెరగడం తల్లిదండ్రులకు అదనపు భారంగా మారింది. జిల్లాలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు అడ్మిషన్ల కోసం డొనేషన్లు వసూలు చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని నియంత్రించడంలో జిల్లా, మండల అధికారులు విఫలమవుతున్నారు. ప్రతి ఏడాది ప్రైవేట్ విద్యాసంస్థలు యథేచ్ఛగా దోపిడీకి పాల్పడుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. పాఠశాలల్లోనే పుస్తకాల విక్రయాలు జరుగుతున్నాయి. హో ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, నోట్‌పుస్తకాలు అమ్మవద్దని స్పష్టమైన నిబంధనలు ఉన్నా పట్టించుకునేవారే కరువయ్యారు. అడ్మిషన్ తీసుకోగానే తమ పాఠశాలలోనే పుస్తకాలు, డ్రెస్‌లను విక్రయిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. హోల్‌సేల్ రేట్లకు పుస్తకాలు, నోట్‌పుస్తకాలను కొనుగోలు చేస్తున్న పాఠశాలలు వాటిని ఎమ్మార్పీకి విక్రయిస్తున్నారు.

**చట్టం నిబంధనలు అతిక్రమిస్తున్నారు..?**

విద్యాహక్కు చట్టం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శాఖాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. ఐనా సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిడం లేదనె విమర్శలు వినిపిస్తున్నాయి. నిజానికి చట్టం అతిక్రమిస్తే జరిమానాల విధించాలి. అవి పరిశీలిస్తే.. సెక్షన్ 18 ప్రకారం ప్రభుత్వ నిర్ణీత గడువు తర్వాత కూడా గుర్తింపులేని పాఠశాలను నడిపితే ఒక లక్ష జరిమానా విధిస్తారు. ఒకవేళ జరిమానా తర్వాత కూడా గుర్తింపు లేకుండా మళ్లీ పాఠశాలను నిర్వహిస్తే రోజుకు 10 వేలు జరిమానా విధిస్తారు. సెక్షన్ 13 ప్రకారం ప్రాథమిక స్థాయిలో ఏ పాఠశాలలోను ఎంపిక పరీక్ష నిర్వహించకూడదు. ఒకవేళ అలా నిర్వహిస్తే తొలిసారి తప్పుకు రూ. 25,000, పునరావృతం అయితే రూ. 50,000 జరిమానా విధిస్తారు. ఏ పాఠశాలలోనూ బోధనా రుసుం కాకుండా ఇతర రూపాల్లో ఎలాంటి ఫీజు (క్యాపిటేషన్ ఫీజు) వసూలు చేయరాదు. అలా వసూలుచేస్తే దానికి 10 రెట్లు జరిమానా విధిస్తారు. ఇదే కాకుండా ప్రతి ప్రైవేటు పాఠశాల ప్రతి విద్యాసంవత్సరంలో 1వ తరగతి ప్రవేశాల్లో 25% సీట్లు బలహీన వర్గాలవారికి కేటాయించాలి. ఇందులో 1) వికలాంగులు, అనాథలు, హెచ్ఐవీ బాధితులు, వీధి బాలలు-5%

2) ఎస్సీ బాలలకు - 10%

3). ఎస్టీ బాలలకు -4%

4). వెనుకబడిన బలహీన వర్గాలు-6%

మొత్తం - 25% ప్రైవేటు విద్యా సంస్థలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని , రిజిస్ట్రేషన్ విషయంలో విద్యాహక్కు చట్టం లోని నిబంధనలు పాటించలేమని పలువురు హైకోర్టు ను ఆశ్రయించారు. ఐతే దీనిపై హైకోర్టు స్టే..? ఇచ్చినట్లు సమాచారం.

# బండికి సంఘ్ మద్దతు

హైదరాబాద్, జూలై 5, :తెలంగాణ అధ్యక్షుడి మార్పుపై అధినాయకత్వం మరోసారి ఆలోచనలో పడ్డట్టు తెలుస్తోంది. ఇప్పటికే బండి సంజయ్‌ను ఢిల్లీ పిలిచి మాట్లాడిన హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా సైలెంట్‌గా పరిస్థితులు గమనిస్తోంది. బండి సంజయ్‌కు ఆర్ఎస్ఎస్ మద్దతు గట్టిగా ఉన్నట్టు తెలుస్తోంది. తెలంగాణలో పార్టీకి ఊపు తీసుకొచ్చింది బండి సంజయ్. ఈ విషయాన్ని ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఎవరిని అడిగినా చెప్తారు. అదే టైంలో పార్టీలో వర్గాలు కూడా ఎక్కువ అయ్యాయి అనేది కఠోర సత్యం. దీని ఫలితంగానే బండి సంజయ్ మార్పు ఖాయమని చాలా మంది అనుకున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న టైంలో అందర్నీ కలుపుకొని వెళ్లే వ్యక్తికి పగ్గాలు అప్పగించాలని, దూకుడు కంటే వ్యూహాత్మకంగా వెళ్లే వ్యక్తి అసవరం అవుతాడని పార్టీ హైకమాండ్ ఆలోచన. అందుకే కిషన్ రెడ్డి పేరును తెరపైకి తీసుకొచ్చింది. బండి సంజయ్ మార్పును ఆర్ఎస్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలుస్తోంది. పార్టీకి తెలంగాణలో మైలేజ్ తీసుకు రావడంపై మరో వ్యక్తిని నియమించడం పైకొనితెచ్చుకున్నట్టేనని కేడర్‌కు తప్పుడు సంకేతాలు పంపించినట్టు అవుతుందని ఆ విభాగం వాదిస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సవాల్ చేయడంలో సంజయ్ విజయం సాధించారని, తెలంగాణలో బీజేపీని తన సమీప ప్రత్యర్థిగా గుర్తించేలా అధికార పార్టీని పరుగెత్తించారని ఆర్ఎస్ఎస్ నేతలు చెబుతున్నారు. ఈ సమయంలో బండి సంజయ్‌ను తప్పిస్తే పార్టీ కేడర్ ఒక్కసారిగా డీలాపడిపోతందని వాదిస్తున్నారు. తెలంగాణ పరిణామాలను బీజేపీ హైకమాండ్ నిశితంగా గమనిస్తోంది. సంజయ్‌కు మద్దతుగా సోషల్ మీడియాలో నడుస్తున్న క్యాంపెయిన్‌ను కూడా పరిగణలోకి తీసుకుంటోంది. ఆయన అభిమానులు, బీజేపీ అభిమానులు, ఆర్ఎస్ఎస్ ఫాలోవర్స్ పెడుతున్న పోస్టింగ్స్‌పై బీజేపీ అధినాయకత్వం దృష్టికి వెళ్లినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందుకే సోమవారం ప్రకటించాల్సిన నిర్ణయాన్ని బీజేపీ అధినాయకత్వం వాయిదా వేసుకుంది. దీన్ని ఇంకా లాగడం కూడా మంచిది కాదని భావిస్తోంది. సంజయ్‌కు కేంద్రమంత్రివర్గంలో చోటు ఇచ్చి అనుకున్న మార్పులు కంటిన్యూ చేయడమా.. లేకుంటే బండి సంజయ్‌ను కంటిన్యూ చేయడమా అనేది తేల్చేయనుంది. దీనిపై ఇప్పటికే మథనం మొదలు పెట్టిన బీజేపీ అగ్రనాయకత్వం... ఒకట్రెండు రోజుల్లో ఓ నిర్ణయం ప్రకటించనుంది. బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ సునీల్ బన్సల్ హైదరాబాద్ వస్తున్నారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై నేతలతో చర్చించనున్నారు. రెండు రోజుల పాటు ఇక్కడే ఉండే తీసుకోవాల్సిన మార్పులపై అభిప్రాయసేకరణ చేయనున్నారు. వీటితోపాటు కొద్ది రోజులుగా నేతలు వినిపిస్తున్న అసంతృప్తి స్వరాలను కూడా కూల్ చేసేందుకు ఆయన మీటింగ్స్ పెడుతున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**నిర్వేదంలో బండి సంజయ్**

మన జీవితంలోని కొన్ని అధ్యాయాలు ముగింపు దశకు రాకముందే ముగిసిపోతుంటాయి " అని తెలంగాణ బీజేపీ మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ నిర్వేదం వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ చీఫ్ పదవి నుంచి బండి సంజయ్‌ను తప్పించిన బీజేపీ అధిష్ఠానం, ఆయన స్థానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించిన తర్వాత ఆయన సోషల్ మీడియాలో భావోద్వేగంతో ఓ పోస్ట్ పెట్టారు. తన పదవీకాలంలో విచారించదగ్గ ఘటనలేవీ లేకపోవడం సంతోషదాయకమని, అందరూ కూడా మర్చిపోలేని మధురానుభూతులు అందించారని పేర్కొన్నారు. అరెస్టుల సమయంలో, దాడులకు గురైన సమయంలో, ఉల్లాసంగా ఉన్నప్పుడు కూడా వెన్నంటి నిలిచారని ధన్యవాదాలు తెలిపారు. కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా తన పోరాటంలో కార్యకర్తల పాత్ర ఎనలేనిదని, వారికి హేట్సాఫ్ చెబుతున్నానని వెల్లడించారు. అరెస్ట్‌లకు, దాడులకు భయపడకుండా, నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. వాన లేదు, ఎండా లేదు? కార్యకర్తలు అన్ని వేళలా తనకు తోడుగా ఉన్నారని బండి సంజయ్ ప్రశంసలు కురిపించారు. తన పదవీకాలంలో పొరబాటున ఎవరినైనా బాధించి ఉంటే, తనను క్షమించాలని, వారి ఆశీస్సులు అందించాలని కోరారు.

# సికింద్రాబాద్ నుంచి ఎంపీగా షర్మిల



హైదరాబాద్, జూలై 5, :వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సోదరి వైఎస్ షర్మిల తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి పాత పార్టీలో కీలక పాత్ర పోషించడం దాదాపుగా ఖాయంగా కనిపిస్తోంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ మాజీ ఎంపీ, షర్మిల దివంగత తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సన్నిహితుడు, పార్టీ మాజీ అధ్యక్షుడు కేవీపీ రామచంద్రరావు రాహుల్ గాంధీని గన్నవరం విమానాశ్రయంలో కలిసిన తర్వాత విలేకరులతో మాట్లాడుతూ ధృవీకరించారు. వైఎస్ఆర్ కుమార్తె షర్మిలను కాంగ్రెస్‌లోకి స్వాగతిస్తున్నామని, ఇందుకు సంబంధించిన సూచనలు తమ వద్ద ఉన్నాయని చెప్పారు అయితే, షర్మిల తెలంగాణలో కాంగ్రెస్‌లో కీలక పాత్ర పోషిస్తుందా లేదా ఆంధ్రప్రదేశ్‌లో కీలక పాత్ర పోషిస్తుందా అనేది కేవీపీ ధృవీకరించలేదు. తాను తెలంగాణను విడిచిపెట్టబోనని, కేసీఆర్ నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితితోనే తన పోరాటం అని ఆమె ఇప్పటికే స్పష్టం చేశారు. తాను తెలంగాణ కాంగ్రెస్‌కే పరిమితం అవుతానని షర్మిల పట్టుబట్టినట్లయితే, ఆమె అభ్యర్థనను పార్టీ హైకమాండ్ మన్నించే అవకాశం ఉంది. అయితే అదే సమయంలో ఆమెకు పీసీసీ చీఫ్ పదవిని ఆఫర్ చేసిన ఆంధ్రప్రదేశ్‌లో కాకుండా తెలంగాణ కాంగ్రెస్‌లో ఆమెకు ఎలాంటి ప్రధాన బాధ్యతలు ఇవ్వకపోవచ్చు. ఇప్పటికే చాలా మంది నేతలు అత్యున్నత పదవికి తమ పట్టుదలని ప్రకటిస్తున్నారు. కాబట్టి తెలంగాణ పీసీసీలో షర్మిలకి చిన్న పాత్ర ఉండే అవకాశం ఉంది. ఇక ఇదే కారణంతో, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యే కావాలన్న ఆమె అభ్యర్థనను హైకమాండ్ అంగీకరించకపోవచ్చని తెలుస్తోంది. తాను పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని ఇన్ని రోజులుగా చెప్పుకుంటూ వస్తున్న ఆమె కాంగ్రెస్‌లో చేరితే అది సాధ్యం కాకపోవచ్చు. అయితే, హైకమాండ్ సురక్షితమైన సీటుగా భావిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి షర్మిల బరిలోకి దిగుతారని సమాచారం. ప్రస్తుతం కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈసారి కిషన్‌రెడ్డి తన అసలు స్థానం - అంబర్‌పేట నుండి అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే అవకాశం ఉంది. కాబట్టి సికింద్రాబాద్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్‌కే ఎక్కువగా గెలిచే అవకాశాలు ఉన్నాయి. పైగా నియోజకవర్గంలో క్రైస్తవుల ఓట్లు ఎక్కువగా ఉండడంతో షర్మిలకు అనుకూలంగానే ఓట్లు పడే ఛాన్స్ ఉంది. ఎంపీ కావాలనేది షర్మిల ఆశయమని, ఆ అవకాశాన్ని ఆమె సోదరుడు తిరస్కరించారని, ఇప్పుడు సికింద్రాబాద్ నుంచి పోటీ చేయడం ద్వారా ఆమె తన కలను నెరవేర్చుకోవచ్చని సన్నిహితులు చెబుతున్నారు.

# కుత్బుల్లాపూర్ ప్రభుత్వ భూ దందా....

హైదరాబాద్, జూలై 5, :తిల పాపం తలా పిడికెడు అన్నట్లు ఉంది కుత్బుల్లాపూర్ ప్రభుత్వ భూ దందా వ్యవహారం. ఒకప్పుడు ప్రభుత్వ భూములు ఎవరైనా కబ్జాకు ఉపక్రమిస్తే ప్రతిపక్షంలో ఉండే అన్ని పార్టీలు కలిసికట్టుగా వాటిపై పోరాటం చేసి కబ్జా నుంచి కాపాడే యత్నాలు జరిగేవి. ఆక్రమణ విషయం తెలియగానే తొలుత ఖండన మొదలుకొని సంబంధిత అధికారులకు వినతి పత్రాలు, అవసరమైతే ధర్నాలు రాస్తారోకాలు చేసి ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు సంయుక్తంగా పోరాడేవారు. కానీ ప్రస్తుతం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. వేలకోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్న అధికార యంత్రాంగంతో పాటు ప్రతిపక్షాల నేతలు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడంపై అనుమానాలు రేకెత్తుతున్నాయి.నియోజకవర్గంలో ఉన్న నిజాంపేట్, గాజుల రామారం, దుండిగల్, పేట్ బషీరాబాద్ తదితర ప్రాంతాల్లో వందల ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఒక్క గాజులరామారం రెవెన్యూ రికార్డుల ప్రకారం 423 ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఇలా నియోజక వర్గంలో వందల ఎకరాలు సర్కారీ స్థలాలు ఉన్నాయి. వీటిలో కొన్నింటిని పరిశ్రమల శాఖకు, మరి కొన్నింటిని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించారు. అయినా ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నాయి. దాదాపు రూ. 10 వేల కోట్ల విలువైన భూములు మాయమవుతున్నాయి. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మేడ్చల్ జిల్లాలోని కబ్జా విషయంలో టాప్‌లో ఉన్నట్టు చెప్పవచ్చుఅత్యంత విలువచేసే ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్న కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ప్రధాన ప్రతిపక్షాలుగా ఉన్న బిజెపి, కాంగ్రెస్, టిడిపి నేతలు ఎవరు కూడా వీటి విషయమై కనీసం మాట్లాడక పోవడం శోచనీయం. భవిష్యత్తులో ప్రజా అవసరాల కోసం ఉపయోగపడే ఈ భూములు క్రమంగా కోల్పోతున్నప్పటికీ అటు ప్రభుత్వానికి కానీ, ఇటు ప్రతిపక్షాలకు గాని ఏమాత్రం పట్టడం లేదు.నియోజకవర్గం నుంచి బిజెపి పార్టీ తరఫున బరిలోకి దిగనున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న సొంటి రెడ్డి పున్నారెడ్డి, కొలాను హన్మంత్ రెడ్డి, భూపతి రెడ్డిలు, కుత్బుల్లాపూర్‌లో ఒకప్పుడు చక్రం తిప్పిన ప్రస్తుత టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌లు ఇలా ఎవరు కూడా కబ్జాల అంశంపై నోరు మెదపడం లేదు. మీరందరూ కేవలం బస్తీలలో కాలనీలలో పర్యటనలు చేస్తూ సభలు నిర్వహిస్తూ గడుపుతున్నారు తప్ప ప్రజా సమస్యలపై పూర్తిస్థాయిలో పోరాటం లేదనే టాక్ ఉంది.స్థానికులకు ఎటువంటి చిన్న సమస్య వచ్చినా వాటిని పరిష్కరించాల్సిందిగా వామ పక్ష నాయకులు రోడ్డెక్కి మరి పోరాటాలు ఉద్యమాలు చేసేవారు. ప్రస్తుతం నియోజవర్గంలో ఉన్న నాయకుల్లో కూన శ్రీశైలం గౌడ్, కాసాని జ్ఞానేశ్వర్లు అప్పట్లో ఈ తరహా పోరాటాలు చేసిన వారు. కానీ ప్రస్తుతం ఒక నాయకుడు కూడా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న భూ కబ్జాలపై కనీసం ప్రశ్నించడానికి వెనకడుగు వేస్తున్నారు.నియోజకవర్గంలో జరుగుతున్న భూ అక్రమాలపై అడపాదడపా రాష్ట్ర అధ్యక్ష స్థాయిలో ఉన్న బండి సంజయ్, రేవంత్ రెడ్డిలు మాట్లాడుతున్నప్పటికీ వారి స్ఫూర్తితో ఇక్కడివారు కనీసం అడుగులు వేయటం లేదు. ఇక్కడ జరిగే భూకబ్జాలపై వీరికి కూడా భాగస్వామ్యం ఉన్నదా..? లేదా ప్రశ్నిస్తే వారి వారి ముసుగులు బయటపడతాయా అనే భయంతో సైలెంట్ అయ్యారా అనే అనుమానాలున్నాయి.అయితే కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో జరుగుతున్న భూకబ్జాల విషయంపై ప్రశ్నించే వాళ్లలో ఇద్దరు వ్యక్తులు మాత్రం కనిపిస్తున్నారు.

# బీజేపీకి మరో షాక్ తప్పదా..?

నల్గొండ, జూలై 5:తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. బీజేపీ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. కాంగ్రెస్ నేత పొంగులేటితో భేటీ అయ్యారు. రాజగోపాల్ రెడ్డి పార్టీ మార్పుపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది.తెలంగాణ బీజేపీకి మరో బిగ్ షాక్ తగిలేలా కనిపిస్తుంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుతారని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారానికి మరింత బలం చేకూర్చేందుకు రాజగోపాల్ రెడ్డి, ఇటీవల కాంగ్రెస్ లో చేరిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో భేటీ అయ్యారు. కోమటిరెడ్డి స్థానంలో కాంగ్రెస్ లో అలానే ఉందని, పార్టీలోకి తిరిగి వచ్చేందుకు తాను ఒక మెట్టు దిగుతానని రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. రాజగోపాల్ రెడ్డిని కాంగ్రెస్ లోకి తిరిగి రావాలని ఆహ్వానించారు. ఈ పరిణామాల మధ్య రాజగోపాల్ రెడ్డి పొంగులేటితో భేటీ అవ్వడం చర్చకు దారితీసింది. బీజేపీపై కోమటిరెడ్డి అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల దిల్లీ వెళ్లిన ఆయన...బీజేపీ పెద్దలతో భేటీ అయ్యారు. బీఆర్ఎస్‌ను ఓడించాలంటే మరింత వ్యూహాత్మకంగా వ్యవహరించాలని అధిష్ఠానానికి చెప్పామన్నారు.కాంగ్రెస్‌నేత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో బీజేపీ నేత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భేటీ అయ్యారు. కాంగ్రెస్‌లో చేరికపై వీరువురూ చర్చించినట్టు తెలుస్తోంది. రాజగోపాల్‌రెడ్డి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుతారని కొన్ని రోజులుగా జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ తరుణంలో పొంగులేటితో కోమటిరెడ్డి భేటీ చర్చనీయాంశం అయింది. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం...తెలంగాణ రాజకీయాలను మార్చేసింది. అప్పటి వరకూ బీజేపీ వైపు మొగ్గుచూపిన నేతలు... కర్ణాటకలో బీజేపీ ఓటమితో కాంగ్రెస్ లోకి క్యూకట్టారు. ఇటీవలె పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. జూపల్లి కూడా హస్తం పార్టీలో చేరేందుకు రూట్ క్లియర్ చేసుకున్నారు.ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి...మునుగోడు ఉపఎన్నికలో ఓటమిపాలైయ్యారు. గత కొద్ది రోజులుగా బీజేపీపై అసంతృప్తితో ఉన్న రాజగోపాల్ రెడ్డి... పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారని తెలుస్తోంది. దీంతో ఆయన బీజేపీని వీడి కాంగ్రెస్ లో చేరుతున్నట్లు సమాచారం. తాజాగా ఆయన పొంగులేటిని కలవడంతో ఆ ప్రచారానికి మరింత బలాన్నిచ్చినట్లయింది. కోమటిరెడ్డి పార్టీ మార్పుపై త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉన్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన సోదరుడైన రాజగోపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం. రాజగోపాల్ రెడ్డి తిరిగి కాంగ్రెస్ లో చేరితే నల్గొండలో పార్టీ మరింత బలం పుంజుకుంటుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. రేవంత్ రెడ్డితో విభేదాలు పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేస్తే బీఆర్ఎస్ కు నల్గొండలో ఎదురుగాలి తప్పదంటున్నారు రాజకీయ విశ్లేషకులు

# టీ కప్పులో తుఫానుగా అంతర్యుద్ధం

రష్యాలో వాగ్నర్ గ్రూపు తిరుగుబాటు ఎక్కువసేపు కొనసాగలేదు కానీ, ఉన్నతాధికార వర్గాల్లో ఒకింత అలజడినైతే సృష్టించింది. యుద్ధానికి కావాల్సిన ఆయుధాలను రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ నిరాకరించడమే ఈ తిరుగుబాటుకు కారణమని అంచనా. ఉక్రెయిన్‌లో వాగ్నర్ గ్రూపు సభ్యులు చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. ఇది వారి నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసి ఉండొచ్చు.నెపం రక్షణ మంత్రిత్వ శాఖపై నెట్టడం మంచి వ్యూహం. అయితే ఈ తిరుగుబాటు వల్ల ఉక్రెయిన్ యుద్ధాన్ని మరింత నిశితంగా పరిశీలించాల్సిన పరిస్థితి రష్యాకు ఏర్పడింది. వాగ్నర్ గ్రూపు లాంటి కిరాయి దళాలు రష్యా సాధించిన విజయాల్లో కొన్నింటికి కారణమైతే కావొచ్చు కానీ, అంతిమంగా ఇవి అధికార వ్యవస్థను బలహీన పరిచేవే!వాగ్నర్ తిరుగుబాటు ఉక్రెయిన్‌పై పోరు విషయంలో రష్యా తన పరిస్థితిని పునఃసమీక్షించుకునేందుకు పురిగొల్పవచ్చు. రష్యా రక్షణ మంత్రిత్వ శాఖపై వాగ్నర్ గ్రూపు తిరుగుబాటు ఎక్కువసేపు కొనసాగలేదు కానీ, రష్యా ఉన్నతాధికార వర్గాల్లో ఒకింత అలజడినైతే సృష్టించింది. తిరుగుబాటుకు మాత్రమే కాకుండా... అంతే వేగంగా అది నవంని పోయేందంకం కారణాలేమిటన్న దానిపై పెద్ద ఎత్తున ఊహాగానాలు సాగుతున్నాయి. కొన్ని తప్పుడు అంచనాల వల్ల జరిగిందా? లేదా పనిగట్టుకుని కుట్రపూరితంగా వెలుగు లోకి వచ్చిన విప్లవమా? వాగ్నర్ కమాండర్ యెవ్‌గెనీ ప్రిగోజిన్ , రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇప్పటికీ దోస్తులేనా?ఉక్రెయిన్ పై యుద్ధంలో పైచేయి సాధించలేకపోవడంతో ఆఫ్రికా కార్యకలాపాల్లో నిమగ్నమైన వాగ్నర్ మూకలను రష్యా రప్పించాల్సి వచ్చింది. అందరితో మంచి సంబంధాలు కలిగి ఉండటమే కాకుండా, బాగా డబ్బున్న కిరాయి సైనికుడైన ప్రిగోజిన్ సారథ్యంలో నడుస్తున్న వాగ్నర్ గ్రూపు 2014లో ఉక్రెయిన్ నుంచి క్రిమియాను లాక్కోవడంలో రష్యాకు బాగా ఉపయోగపడింది. ప్రపంచానికి దీని గురించి తెలిసింది కూడా అప్పుడే. ఆ వెంటనే అమెరికా వాగ్నర్ గ్రూపు, ప్రిగోజిన్ లపై ఆంక్షలు ప్రకటించింది.వాగ్నర్ గ్రూపు దాదాపు ఇరవై దేశాల్లో రష్యా ప్రయోజనాలను కాపుకాస్తూ వచ్చింది. అయితే, మొజాంబిక్‌లోని కాబో డెలగాడోలో చొరబాటుదారులను అణచడంలో విఫలమైంది. చివరకు అక్కడ రువాండా దళాలు శాంతి భద్రతలను పునఃస్థాపించాయి. లిబియా, సూడాన్ , మాలి, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, ఇలా పలు దేశాల్లో వాగ్నర్ గ్రూపు చురుకుగా పని చేసింది. అప్పటికే అక్కడున్న ఫ్రెంచి దళాలను తరిమేయడం లేదా అంతర్గత కుమ్ములాటల్లో ఒక పక్షం వహించడం వాగ్నర్ గ్రూపు చేసిన పనులు.ప్రధాన లక్ష్యం మాత్రం రష్యా మద్దతిచ్చిన సంస్థలకు దన్నుగా నిలవడం. ఈ పను లకు ప్రతిఫలంగా వాగ్నర్ గ్రూపునకు రష్యా ఆయుధాల సరఫరా జరుగుతుంది. బంగారం ఇతర సహజ వనరుల వెలికితీతకు సంబంధించిన వాటిల్లో మినహాయింపులు లభిస్తాయి. ఈ నేపథ్యంలోనే వాగ్నర్ గ్రూపును ఉక్రెయిన్ పై యుద్ధానికి దింపింది రష్యా. ఫలితంగా ఆఫ్రికా దేశాల్లో ఈ గ్రూపు కార్యకలాపాలు ఆగిపోయాయి. ఉక్రెయిన్ బక్‌ముట్ నగరంలో వాగ్నర్ గ్రూపు యుద్ధ సామర్థ్యానికి పుతిన్ ప్రశంసలు కూడా లభించాయి. యుద్ధానికి కావాల్సిన ఆయుధాలను ఇచ్చేందుకు రష్యా నిరాకరించడమే ప్రిగోజిన్ తిరుగుబాటుకు కారణమని కొంతమంది విశ్లేషకుల అంచనా. బక్‌ముట్‌లో వాగ్నర్ గ్రూపు సభ్యులు చాలామంది ప్రాణాలు కోల్పోయారు. ఇది కాస్తా వారి నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసి ఉండవచ్చు. నెపం రష్యా రక్షణ మంత్రిత్వ శాఖపై నెట్టేందుకు ప్రయత్నించడం మంచి వ్యూహం.ప్రిగోజిన్ మిలిటరీ స్థావరమైన రొస్తోవ్‌ను చేజిక్కించుకునే విషయంలో దాదాపు విజయం సాధించాడు. ఆ వెంటనే తన తిరుగుబాటును బహిరంగం చేసేశాడు. అంటే, ఉక్రెయిన్ యుద్ధం విషయంలో రష్యా పరిస్థితిలో ఏదో తేడా ఉందన్నమాట. ఇందుకు తగ్గట్టుగానే రష్యా రక్షణ మంత్రిత్వ శాఖలో సమూల ప్రక్షాళన జరగా లని కోరుతున్న వారూ కొందరు ఉండటం గమనార్హం.. వాగ్నర్ ఉదంతం నుంచి పాఠాలు కూడా నేర్చుకోవాలి.

ఇలాంటి ప్రత్యేక దళాలు రష్యా సాధించిన విజయాల్లో కొన్నింటికి కారణమైతే కావచ్చు కానీ, అంతిమంగా ఇవి అధికార వ్యవస్థను బలహీన పరిచేవే. కాబట్టి వీటిపై మరింత కఠినమైన నియంత్రణ అవసరమవుతుంది. రానున్న కొన్ని నెలల్లో రష్యా సైనిక దళం పుతిన్ రాజకీయ ఆకాంక్షలకు తగ్గట్టుగా మెరుగైన ప్రదర్శన కనపరచగలదా అన్నది కూడా ఒక ప్రశ్న.ఉన్నతస్థాయిలో మార్పులు చేస్తే వ్యూహాలు, పద్ధతులకు మార్పులు, చేర్పులు అనివార్యమవుతాయి. ఎఫ్ఎస్‌బీ, రక్షణ మంత్రిత్వ శాఖలు సమన్వయంతో పని చేయడం ఇప్పుడు పుతిన్‌కు అవసరం. వాగ్నర్ గ్రూపు సైనికుల్లో అధికులు ఇప్పటికీ రక్షణ శాఖతో ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశ ముంది. ఎంతైనా ఇవి ఠంచనుగా డబ్బులు తీసుకుంటూ పనిచేసే కిరాయి సైన్యాలే కదా? కానీ వీరు సాధారణ సైనికుల మాదిరిగా క్రమశిక్షణతో వ్యవహరించగలరా? ఆఫ్రికా దేశాల్లో రష్యా ప్రయోజనాలు కాపాడే ప్రాజెక్టులతో అటు రక్షణ శాఖకూ, ఇటు వాగ్నర్ గ్రూపునకూ ఆర్థిక దన్ను ఇచ్చే సామర్థ్యం ప్రిగోజిన్ కు ఉంది. అయితే రక్షణ శాఖ ఈ నిధులను దుర్వినియోగం చేస్తోందన్నది ప్రిగోజిన్ ఆరోపణ. ఇప్పుడు ప్రిగోజిన్ బహిష్కరణ ముప్పును ఎదుర్కొంటున్నారు. వాగ్నర్ గ్రూపు మానవ నష్టాన్ని చవి చూసింది.మిగిలిన వాళ్లు సమర్థంగా పని చేయాలంటే ఏం చేయాల న్నది ఆసక్తికరంగా మారింది. ఏమైనప్పటికీ రానున్న ఎనిమిది నెలల్లో వాగ్నర్ గ్రూపు తన వారిని, రష్యా సైనికుల కార్యచరణకు అనుగుణంగా పనిచేసేలా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు ఉక్రెయిన్ కూడా తన ప్రతిదాడులను కొనసాగిస్తూనే ఉంది. రష్యా దీటుగానే తట్టుకుంటోంది కూడా. కానీ ప్రిగోజిన్ సృష్టించిన ప్రకంపనలు కాస్తా రష్యా వ్యవస్థలోని లోటుపాట్లను ఎత్తి చూపినట్లు అయ్యింది.

## రాయపోలు, దండుమైలారం గ్రామ విలేజ్ బస్ ఆఫీసర్గా సుక్క కృష్ణ నియామకం



ఇబ్రహింపట్నం జూలై తేది 5 ప్రజాపాలన ప్రతినిధి: ప్రజలకు తమ సేవలను మరింత చేరువ చేయడం కోసం తెలంగాణ ఆర్టీసీ వినూత్న నిర్ణయం తీసుకుంది. ప్రతి గ్రామానికి ఓ బస్ ఆఫీసర్‌ను నియమించాలని నిర్ణయించింది. తెలంగాణలో సుమారు 10 వేల గ్రామాలకు బస్సులను నడుపుతోన్న ఆర్టీసీ 2 వేల మంది బస్ ఆఫీసర్లను నియమించింది. వీరు నేరుగా గ్రామాల్లోని ప్రజలతో సంబంధాలను నెరుపుతూ వారి సమస్యలను ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకొస్తారు.టీఎస్ఆర్టీసీ ఎండీగా వీసీ సజ్జనార్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి సంస్థను లాభాల్లోకి తీసుకు రావడానికి, సంస్థను ప్రజలకు మరింత చేరువ చేయడానికి విశేషంగా కృషి చేస్తున్న సంగతి తెలిసిందే. ఆయన ఎండీ అయ్యాక ఆర్టీసీలో అనేక మార్పులొచ్చాయి. తాజాగా టీఎస్ఆర్టీసీ మరో వినూత్న నిర్ణయం తీసుకుంది. గ్రామాల్లో 'విలేజ్ బస్ ఆఫీసర్ల'ను నియమించాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలంలోని రాయపోల్ దండుమైలారం గ్రామాలకు విలేజ్ బస్ ఆఫీసర్గా సుక్క కృష్ణను నియమిస్తూ రాయపోల్ గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి బలవంత్ రెడ్డి బుధవారం నియామక పత్రాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని వీడేది లేదు



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి మరో పార్టీలో చేరే ప్రసక్తి లేదని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు తోపాజి అనంత కిషన్ స్పష్టం చేశారు. బుధవారం డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో దళితబంధు పథకం విషయమై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి చేరతారన్న విషయాన్ని టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎక్కువగా ప్రచారం చేశారని ఇలాంటి విషయాలను నమ్మవద్దని తెలిపారు. ఈనెల ఏడవ తేదీన సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి పుట్టినరోజు వేడుకలు నిరాడంబరంగా క్యాంపు కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు గాను నాయకులు కార్యకర్తలు సహకరించాలని తోపాజి కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, జార్జి, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ వర్కర్లను పర్మినెంట్ చేయాలి



మధిర రూరల్ ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు స్థానికఎంపీడీవోకి సమ్మె నోటీస్ అందజేసిన గ్రామ పంచాయతీ వర్కర్లు.గ్రామ పంచాయతీ వర్కర్లను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా మధిర మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు స్థానిక ఎం డి ఓ కి సమ్మె నోటీసును అందించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని,కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ ని కేటాయించాలని, పి ఆర్ సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ ను 19,000గా చెల్లించాలని, కారు బార్ బిల్ కలెక్టర్లను సహాయ, కార్యదర్శులుగా నియమించాలని జీవో నెంబర్ 60 ని సవరించాలని విధినిర్వహణలో సిబ్బంది మరణిస్తే 10 లక్షల రూపాయలు చెల్లించాలని తదితర 17 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును స్థానిక ఎం డి ఓ, ఈ ఓ ఆర్ డి గారికి అందించడం జరిగింది.. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రేపటినుండి నిర్వేదిక సమ్మెలోకి వెళ్తామని ఇప్పటికే తమ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లామని అయినా పరిష్కారం కాకపోవడంతో రేపు నుండి మధిర మండలంలో పంచాయతీ కార్మికుల సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ వినతి పత్రం అందించిన వారిలో సిఐటియు మండల కన్వీనర్ పడకంటి మురళి, పంచాయతీ కార్మికులు రామకృష్ణారెడ్డి, చింతల శేషగిరిరావు, రాజుపాలెం, పుల్లయ్య, అల్లా బక్షి, విక్రం, తదితరులు పాల్గొన్నారు..

## రూ 18.5 లక్షలతో కమ్యూనిటీ హాల్ విస్తరణ పనులను ప్రారంభోత్సవం



మేడిపల్లి, జూన్5 (ప్రజాపాలన ప్రతినిధి):రామంతాపూర్ డివిజన్ రాజేంద్రనగర్ లోని కమ్యూనిటీ హాల్ ను రూ 18.5 లక్షలతో విస్తరణ పనులను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, డి ఈ నాగమణి, ఏ ఈ శ్వేతా, కాలనీవాసులు రుద్రాల నరసింహ, శ్రీనివాస్, రవీందర్, మరియు బిజెపి డివిజన్ అధ్యక్షులు బండారు వెంకట్ రావు, డికామేశ్వరరావు, అల్లాడి నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దోర్నాల గోపయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు



మధిర జూలై 5 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోఇటీవల మృతి చెందిన మధిర మండలం, జిలుగుమాడు,గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లిదోర్నాల వెంకట రవి తాత అయిన లిక్రీ.శే.దోర్నాల గోపయ్య ఇటీవల మృతి చెందారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన, వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లిదివ్వెల కృష్ణయ్య కాంగ్రెస్ నాయకులు లిజువ్వాజి ఆనందరావు లి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి లిబొగ్గవరపు వెంకటేశ్వర్లు , నీటి సంఘం అధ్యక్షులు లిఆలస్యం నరసయ్య తదితరులు తెలియజేశారు.

## నూతన ఉత్సాహంతో దూసుకుపోతున్న పల్లె పల్లెకు పట్నం అవినాష్ రెడ్డి కార్యక్రమం

### కేటీఆర్ స్ఫూర్తితో మండల అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తాము షాబాద్ జడ్పీటీసీ అవినాష్ రెడ్డి



ప్రజా పాలన ప్రతినిధి షాబాద్: షాబాద్ మండల్లో రెండో రోజు పల్లె పల్లెకు పట్నం అవినాష్ రెడ్డి కార్యక్రమనీకి విశేష స్పందనా లభించింది తిర్మలాపూర్, రేగడిదొస్వాడ, మక్తాగుడ గ్రామల్లో జడ్పీటీసీ అవినాష్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు మూడు గ్రామాల్లో పర్యటించి నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందుతున్నాయ లేదా అడిగి తెలుసున్నారు.. పలు సమస్యలు గ్రామస్తులు జడ్పీటీసీ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు ఈ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు అదేవిధంగా అధికారులతో మాట్లాడి సమస్యలను తీర్చేందుకు కావాల్సిన నిధులను ప్రభుత్వం నుండి అందేలా చేస్తాను అని అన్నారు ప్రజలు ఏమాత్రం దిగులు చెందవద్దని పల్లెల అభివృద్ధి ముఖ్య ద్యేయంగా ఈ కార్యక్రమాన్ని ఎంచుకున్నామని ఎవరు చింతించకూడదని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యదేయం ప్రతి వ్యక్తి అభివృద్ధి చెంది ఆనందంగా జీవించిన నాడే ఈ తెలంగాణ బంగారు తెలంగాణగా అవతరిస్తుందని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలు మౌలిక వసలత్తులతోపాటు సంక్షేమం పథకాలు పొంది ఆనందంగా జీవించాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యతోపాటు పౌష్టిక ఆహారం అందించాలి: ఎంపీపీ అరిగేల మల్లికార్జున్ యాదవ్



ఆసిఫాబాద్ జిల్లా జులై 5 (ప్రజాపాలన ,ప్రతినిధి) : విద్యార్థులకు విద్యతోపాటు రుచికరమైన పౌష్టిక ఆహారం అందించాలని ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఎంఈఓ మను కుమార్, సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్ తో కలిసి సందర్శించారు. విద్యార్థుల హాజరు పట్టిక, వంటశాల, తరగతి గదులను, పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పాఠశాలకు రాని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి హాజరు అయ్యేటట్లు చూడాలని, ప్రిన్సిపాల్ సృజన దేవికి సూచించి, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.

**రైతులకు విత్తనాల పంపిణీ**

మండలంలోని వావుదం, మోతుగూడ, గ్రామాలలో రైతులకు కంది విత్తనాలను వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి ఖాదర్ హుస్సేన్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విలువైన కంది విత్తనాలను ప్రభుత్వం రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తుందని, పంట పండిన తర్వాత విత్తనాలను మళ్లీ విత్తుకోవాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాము, సర్పంచ్ సువర్ణ, వినోద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల వాహనాల పై చర్యలు తీసుకొని సీజ్ చేయాలి

### విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్



మంచిర్యాల టౌన్, జూలై 05, ప్రజాపాలన: లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల వాహనాల పై చర్యలు తీసుకొని సీజ్ చేయాలని విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ అన్నారు.మందమర్రి మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మందమర్రి మండలంలోని లిటిల్ ఫ్లవర్స్ యొక్క స్కూలు వాహనం దుబ్బపల్లి వద్ద ఒక్క పక్క పడింది అదుపు లేని వేగంతో ప్రమాదం జరుగుతే తప్ప మారని అధికారుల తీరు పై రవాణా శాఖ నిబంధనలు తుంగలో తొక్కుతూ మితిమీరిన వేగంతో రోడ్డుపై ప్రయాణం చేస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థుల రవాణా నిమిత్తం అనుమతులు లేని వాహనాలను ఉపయోగిస్తూ పిల్లల భద్రతను పట్టించుకోవడం లేదని అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు ఆ పాఠశాల యాజమాన్యం పై, మితిమీరిన వేగంతో వెళుతున్న పాఠశాల వాహనాలపై చర్యలు తీసుకొని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి జన సమితి ఆధ్వర్యంలో పలు ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

## శ్రీ రాజ శ్యామల, శతచండి సౌరలక్ష్మిసుదర్శన సాహిత్య అతిరుద్ర యోగాలకు అధిక సంఖ్యలో తరలి వస్తున్న భక్తులు



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి నివాసంలో సమీపంలో జరుగుతున్న శ్రీ రాజ్య శ్యామల, శత చండి సౌర లక్ష్మిసుదర్శన సాహిత్య అతిరుద్ర యోగాలకు భక్తులు అధిక సంఖ్యలో కదిలి వస్తున్నారు ఆ యోగంలో పాల్గొనడానికి జంటలు కదిలి వచ్చి పాల్గొంటున్నాయి. యుగానికి వచ్చి గంటలకు భోజన సౌకర్యం ఉంటుందని వేల మంది కంటే ఎక్కువ మంది వచ్చినా వారికి ఏర్పాట్లు చేయడానికి సిద్ధంగా ఉన్నామని భోజన సౌకర్యం ఉంటుందని శాసనసభ్యులు పంచాంగుల రోహిత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు 20 ,30 వేల మంది వచ్చినా సరే సిద్ధంగా ఉన్నాను అని తెలిపారు.. జంటలు యోగంలో పాల్గొంటున్నాయి. శ్రీ శ్రీ శ్రీ విద్య గణేష్ నంద భారతి స్వామి, శంషాబాద్ లక్ష్మి గణపతి పీఠం నిర్వహిస్తున్నటువంటి యోగశాలను ఎమ్మెల్యే సందర్శించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## విద్యార్థులకు విద్యతోపాటు పౌష్టిక ఆహారం అందించాలి: ఎంపీపీ అరిగేల మల్లికార్జున్ యాదవ్



ఆసిఫాబాద్ జిల్లా జులై 5 (ప్రజాపాలన,ప్రతినిధి) : విద్యార్థులకు విద్యతోపాటు రుచికరమైన పౌష్టిక ఆహారం అందించాలని ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఎంఈఓ మను కుమార్, సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్ తో కలిసి సందర్శించారు. విద్యార్థుల హాజరు పట్టిక, వంటశాల, తరగతి గదులను, పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పాఠశాలకు రాని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి హాజరు అయ్యేటట్లు చూడాలని, ప్రిన్సిపాల్ సృజన దేవికి సూచించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.

## పదవుల్లో బిసిల ప్రాతినిధ్యం పెరగాలి

సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: ఉమ్మడి మెదక్ జిల్లాలో అన్ని



రాజకీయ పార్టీ ప్రజాప్రతినిధుల పదవుల్లో బిసిల ప్రాతినిధ్యం పెరగాలని దీనితోపాటు బీసీల్లో చైతన్యం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్ అన్నారు. బుధవారం సంగారెడ్డిలోని ఎస్ఎస్ గార్డెన్ లో ఉమ్మడి మెదక్ జిల్లా బిసి రాజకీయ ఐక్య వేదిక రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంగారెడ్డి బిసి డిక్లరేషన్ పేరిట మేమెంతో – మాకంత అను నినాదంతో అయిదు తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్ మాట్లాడుతూ... బిసిలు భావితరాలకోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బిసిల్లో రాజకీయ చైతన్యం వచ్చిన రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి పదవుల్లో బిసిలు ఉన్నారని గుర్తు చేశారు. ఆధిపత్య కులాల వద్ద భూములు లేవని మన వద్దే ఎక్కువ భూములు ఉన్నాయని ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవసరమైన నిధులు సమకూర్చుకోగలమని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో యాభై మందికి పైగా శాసనసభకు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మరో వక్త నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్ మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో బిసి అభ్యర్థులను గెలిపించుకుని అన్ని పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. బిసిలు ఐక్యంగా పోరాడి అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. ఓట్లకోసం బీసీలను వాడుకొని అగ్రవర్ణాలు బిసిలకు వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చి ఓసిలకు వత్తాసు పలుకుతూ ఉన్నాయని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను చిన్న చూపు చూస్తున్నాయని ఐక్యంగా ఉద్యమించి సత్తాచాటుదామన్నారు. అంతకుముందు వక్తలు ప్రసంగించారు. సమావేశంలో బిసి నాయకులు పులిమామిడి రాజు, శంకర్ యాదవ్, చెర్యాల ఆంజనేయులు, నగేష్ కురుమ, ప్రకాష్ రావు, రాంచరణ్, భైరి శంకర్, పోచారం రాములు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: రక్తదానం ప్రాణదానంతో సమానమని ఆరోగ్యసమస్యలు లేనివారు, వీలైన వారు వందలాదిమంది ప్రాణాలను రక్షిస్తున్న రక్తదానానికి ముందుకు వచ్చి తరించాలని జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకుడు మహేశ్వరశర్మ సిద్ధాంతి కోరారు. బుధవారం సాహితి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాము జన్మదినం సందర్భంగా ఆసుపత్రి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో భాగంగా రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకుడు మహేశ్వరశర్మ సిద్ధాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రికి వచ్చే వారికి అన్నదానం చేయడం చక్కని కార్యక్రమమని ముమ్ముందు సేవ చేసేందుకు రాముకు అనంత ఐశ్వర్యం కలగాలని ఆశీర్వదించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప ఆపద్బాంధవ సేవా సమితి సభ్యులు, జ్యోతిర్వాస్తు విద్యాపీఠం సభ్యులు, సాహితి హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మా గోడు వినండి.. మిమ్మల్ని కాపాడండి

### మాటూరు పేట దెందుకూరు పీహెచ్ సిబ్బంది



రూరల్ జూలై 1 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలోవైద్య మరియు ఆరోగ్యశాఖ ఉద్యోగ యొక్క సంక్షేమ మర్చిపోయి ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన అనేక రకాలతో అనేక రకాలైన కార్యక్రమాలతో తీవ్ర పనివృత్తిడితో సతమతం అవుతున్న ఉద్యోగులకు ఫీల్డ్ స్టాఫ్ కి బయోమెట్రిక్ ఫేస్ యాప్ ద్వారా హాజరు అనేది ఒక హేమమైన చర్య ఈ రకాలైనటువంటి హాజరు వల్ల ఉద్యోగి తీవ్ర ఒత్తిడికి గురికాడమే కాక అనేక రకాల సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది భారతదేశం ఆరోగ్య సూచీలలో తెలంగాణ ఆరోగ్యశాఖ ఉన్నత స్థానంలో ఉన్నది ఇది ఉద్యోగులు రాత్రంతా పగలనకా కష్టపడి శ్రమించి పనిచేస్తే వచ్చిన ఫలితమే ఫేస్ బయోమెట్రిక్ ఆప్ హాజరు అనేది ఉద్యోగి మానసికంగా తీవ్రవత్తిడికి గురిచేస్తుంది ఇలాంటి కార్యక్రమాలను ప్రభుత్వ ఉన్నతాధికారాలను వెంటనే వెనుకకు తీసుకోవాలని టిఆర్ఎస్ కె వి హెచ్ వన్ యూనియన్ తరపున అన్ని పిహెచ్సి నందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్ వన్ యూనియన్ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలోమాటూరుపేట దెందుకూరు పీహెచ్సీల సిబ్బంది ఈ కార్యక్రమంలో హెచ్ వన్ యూనియన్ నాయకులు విజయ్ కుమారి సుబ్బలక్ష్మి, కొండయ్య సందీప్ , శివ, కిరణ్ భాస్కరరావు పుతిలి భాయ్ రాజేశ్వరి, భారతి, నరేందర్, అరుణ, శ్రీనివాస్ అనూష, కౌసల్య, లీల, జయమ్మ , వై లక్ష్మి శైలజ నాగమణి ,విన్నీలా, ఐశ్వర్య ,అలేఖ్య ,శోభ , పలువురు పాల్గొన్నారు

## ఉన్నత పాఠశాల మర్ల పాడు ఏకరూప దుస్తులు మరియు నోట్ బుక్స్ పంపిణీ



మధిర రూరల్ 25 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో మర్లపాడు గ్రామంలో ఉన్నత పాఠశాల మర్లపాడు నందు ఏక రూప దుస్తులు మరియు నోట్ బుక్స్ పంపిణీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నకు పాఠశాల హెడ్మాస్టర్ శ్రీ కోట వెంకట్ అధ్యక్షత వహించారు. కార్యక్రమమును ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మహోన్నతమైన ఆలోచనతో పేద విద్యార్థులకు ఆర్థిక భారం తగ్గిస్తూ నోట్ బుక్స్ అందించడం జరిగిందని వాటిని సద్వినియోగం చేసుకొని బాగా చదవాలని కోరారు.మరియు గ్రామ సర్పంచ్ శ్రీ వేమిరేడ్డి పెద్ద నాగిరెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ రాష్ట్రం అభవృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని తెలియ జేశారు. ఎస్ ఎం సి ఛైర్మన్ శ్రీ సాగి పెద్ద కనకరావు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బాగా చదవాలని విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ తెలుగు పండిట్ శ్రీ ఏడుకొండల రామారావు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో పాఠశాలకు వచ్చి విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడాలని కోరారు. సమావేశంలో పాఠశాల సిబ్బంది బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అందరూ సంతోషంతో పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేందర్



ఆసిఫాబాద్ జిల్లా జులై 5 (ప్రజాపాలన,ప్రతినిధి) : నేటి నుండి జరిగే గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్రవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రాజేందర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో జేఏసీ నాయకులతో కలిసి సమ్మెకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు, ఈఎస్ఐ,పిఎఫ్, ఉద్యోగ భద్రత, కారోబార్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించి వేతనాలు ఇవ్వాలని, ప్రతి పంచాయతీ కార్మికులకు రూపాయలు 10 లక్షలు ఇన్సూరెన్స్ కనిపించాలని, తదితర డిమాండ్ల పరిష్కారానికి నేటి నుండి పంచాయతీ కార్మికుల సమ్మెను జిల్లాలోని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ శ్రీకాంత్,దివాకర్, మహేష్, సుధాకర్, సమ్మయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుమ్మిడే భీమేష్



ఆసిఫాబాద్ జిల్లా జూలై 5 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుమ్మిడే భీమేష్ అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ నాయకులుతో కలిసి డిఇఓ అశోక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మిడే భీమేష్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ఇప్పటికీ గత 4 సం ల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు లేక చదువుని భారంగా కొనసాగిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా జిల్లాలో ఏక ఉపాధ్యాయ పాఠశాలలు చాలా ఉన్నాయని, ఆ పాఠశాల పైన డిజీవో దృష్టి పెట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ముఖ్యంగా "బెజ్జూర్ మండల్ పాపన్నపేటలో 190 మంది విద్యార్థులకు ఒక్క టీచర్ మాత్రమే ఉన్నాడని,అలాంటి పాఠశాలల్లో వెంటనే ఉపాధ్యాయులని నియమించాలని డిమాండ్ చేశారు".మన ఊరు మనబడి కార్యక్రమంలో అన్ని పాఠశాలలను చేర్చి, పనులను వేగవంతం చేయాలన్నారు.మన ఊరు మనబడి కార్యక్రమాల్లో చాలా అవకతవకలు జరుగుతున్నాయని, అలాంటి కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో ప్రభుత్వ నిర్బంధనలకు వ్యతిరేకంగా బుక్స్, యూనిఫామ్స్, టై, బెల్ట్, షూస్, అమ్ముతూ విద్యను ఒక వ్యాపారంల చేస్తూ, అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వసాకే సాయికుమార్, ఎస్ కె జాఫర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఈడి బల్బులే వాడదాంకరెంటు ఆదా చేద్దాం: సర్పంచ్ రావూరి శివ నాగ కుమారి



మధిర రూరల్ జూలై 5 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలోమాటూరు పేట గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఎల్ఈడీ బల్బులు వల్ల కరెంటు ఆదా చేద్దాం ఎల్ఈడి బల్బుల వాడకంతో విద్యుత్తు ఆదా చేయవచ్చని మాటూరుపేట సర్పంచ్ రావూరి శివనాగకుమారి పేర్కొన్నారు.విద్యు త్ శాఖ సహకారంతో మాటూరు పేట గ్రామంలో ఎల్ఈడీ బల్బుల వాడకంపై అవగాహన కల్పించారు. గ్రామ దీపిక దురిశాల కళ్యాణి ఏర్పాటు చేసిన ఎల్ఈడీ బల్బుల క్యాంపులో సర్పంచ్ మాట్లాడుతూ కొనుగోలు చేసిన బల్బులకు 3 సంవత్సరాల వారంటీ ఉంటుందని తెలిపారు. నెలలోని క్యాటగిరీ-1 కింద ఉన్న కరెంట్ బిల్లు తీసుకొని వచ్చి రూ.125 చెల్లించి 5 ఎల్ఈడీ బల్బులను తీసుకెళ్లాల్సిందిగా సూచిం చారు. అదేవిధంగా పనిచేస్తున్న పాత ఎర్రబల్బులను మీ ఇంట్లో ఉన్నట్లయితే ఒక్కొక్క బల్బుకు రూ.10 చొప్పున అందిస్తామని సూచన చేశారు. కావున గ్రామంలో ప్రతి ఒక్కరూ విద్యుత్ శాఖ ఏర్పాటుచేసిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

## పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, గైడ్స్ పంపిణీ..




తల్లాడ, జూలై 5 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, గైడ్స్ ను బుధవారం పంపిణీ చేశారు. వీటిని స్థానిక రిపోర్టర్ బాబురావు చేతులమీదుగా అందించారు. తల్లాడ లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు నంబూరి నారాయణరావు ఆర్థిక సహాయంతో అందించిన ఈ నోటు పుస్తకాలు, గైడ్స్ లను పిల్లలకు అందించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ తల్లాడ మండలంలో అనేక సంవత్సరాలుగా విస్తృతంగా నారాయణరావు సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా గతంలో అంగన్వాడి విద్యార్థులకు రగ్గుల తోపాటు పుస్తకాలను అందించారన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం..: తల్లాడ ఎస్సై పి. సురేష్



తల్లాడ, జులై 5 (ప్రజాపాలన న్యూస్): అన్నదానం మహాదానమని తల్లాడ పోలీస్ ఇన్స్పెక్టర్ పి. సురేష్ అన్నారు. బుధవారం అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ సాధన కమిటీ అద్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గత 18 రోజులుగా ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఏర్పాటు చేసిన నిర్వాహకులు ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో లాయర్ విశ్వేశ్వరరావు, పాస్టర్ తీమోతీ, అంబేద్కర్ సాధన కమిటీ అధ్యక్షులు మోదుగు ఆశీర్వాదం, ఉపాధ్యక్షులు కంపెల్లి రాము, కార్యదర్శి మేడి బసవయ్య, సంయుక్త కార్యదర్శి బోనాసి శ్రీనివాసరావు, కోశాధికారి తెల్లూరి చిన్నయేసు, గౌరవ సలహాదారులు ఇష్షేపెల్లి వెంకటేశ్వర్లు, అద్దంకి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడు గుడిలో అన్నదానం



మధిర జులై 5 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మెయిన్ రోడ్ లో శ్రీ సిద్ధి వినాయక స్వామి గుడి నందు దాత పూజారి రవి శాస్త్రి దంపతులు వారి సహకారంతో ఈ రోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని వినాయకుడి గుడి చైర్మన్ బాణాల శంకరాచారి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వహకులు, దేవాలయ పూజారి రవి శాస్త్రి, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# మిస్ ఫైర్ అయ్యిన "స్పై" రిలీజ్ పై నిఖిల్ ప్రెస్ నోట్.!



టాలీవుడ్ యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ హీరోగా ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా దర్శకుడు గ్యారీ బి హెచ్ తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రం "స్పై" కోసం తెలిసిందే. మరి పాన్ ఇండియా రిలీజ్ చిత్రంగా ప్లాన్ చేసిన ఈ చిత్రం ఫైనల్ గా అయితే ఒక్క తెలుగులో మాత్రమే రిలీజ్ అయ్యింది.మరి మొదటి నుంచి కూడా పాన్ ఇండియా రిలీజ్ చిత్రంగా చెప్పి లాస్ట్ మినిట్ లో ఇలా చేయడంతో నిఖిల్ దీనిపై లేటెస్ట్ గా ప్రెస్ నోట్ ని అయితే రిలీజ్ చేసాడు. స్పై చిత్రాన్ని ఒక ప్రాపర్ పాన్ ఇండియా సినిమాగా రిలీజ్ చేయనుందుకు హిందీ సహా ఇతర భాషలు ఆడియెన్స్ కి నా క్షమాపణలు తెలియజేస్తున్నాను అని.యూఎస్ లో కూడా ప్రీమియర్స్ కి కంటెంట్ డిలే అవ్వడంతో అక్కడ ప్రీమియర్స్ కూడా ఆగిపోయాయి అందుకు క్షమాపణలు తెలుపుతున్నాను అని అయితే ఇక నుంచి రానున్న నెక్స్ట్ సినిమాలకి అయితే ఇలా జరగదు. ఖచ్చితంగా అన్నీ ప్రాపర్ ప్లానింగ్ తో రిలీజ్ చేస్తామని ప్రామిస్ ఇచ్చాడు. ఇక అలాగే ఫైనల్ గా తనపై ఇంత ప్రేమ చూపిస్తున్న తెలుగు ఆడియెన్స్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ బెస్ట్ క్వాలిటీ ఉన్న చిత్రాలని ఇక అందిస్తాను అని నిఖిల్ ఈ ప్రెస్ నోట్ ద్వారా అయితే తెలియజేసాడు.

# తమ సెపరేషన్ పై నిహారిక లేటెస్ట్ పోస్ట్.!



మెగా డాటర్, టాలీవుడ్ ప్రముఖ నటి అయినటువంటి నిహారిక కొణిదెల గత కొన్నాళ్ల కితమే చైతన్య జొన్నలగడ్డతో పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే లేటెస్ట్ గా వీరిద్దరూ విడిపోతున్నట్టుగా పలు వార్తలు అయితే సోషల్ మీడియాలో విరివిగా వైరల్ గా మారగా మరి ఈ వార్తలపై అయితే స్వయంగా నిహారిక నే స్పందించడం వైరల్ గా మారింది.తన ఇన్స్టాగ్రామ్ వేదికగా తాను చైతన్య ఇష్టపూర్వకంగా వేరు అవుతున్నట్టుగా తెలిపింది. అలాగే తనకి ఈ సమయంలో అండగా ఉన్న కుటుంబీకులు స్నేహితులకి అయితే ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అలాగే తమకి కాస్త ప్రైవసీని అంతా ఇవ్వాలని కోరుకుంటున్నాను అని తెలిపింది. సో మొత్తానికి అయితే ఈ గత కొన్ని రోజులు నుంచి ఉన్న ఊహాగానాలు నిహారిక సమాధానాన్ని సుస్పష్టంగా అందించింది.

# '2018' దర్శకుడు జూడ్ ఆంథనీ జోసెఫ్ తో ఒక భారీ సినిమా!



తమిళంతో పాటు పలు భాషల్లో వరుసగా భారీ బడ్జెట్ సినిమాలను నిర్మిస్తూ ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతున్న నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ వారు కొత్త సినిమాకు రెడీ అయ్యారు. మలయాళ సూపర్ హిట్ మూవీ '2018' దర్శకుడు జూడ్ ఆంథనీ జోసెఫ్ తో ఒక భారీ సినిమాను లైకా వారు ప్లాన్ చేస్తున్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది.కేరళ రాష్ట్రంలో 2018 లో భారీగా వరదలు వచ్చి.. వేలాది మంది నిరాశ్రయులు అయ్యారు. ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. అప్పటి సంఘటనల ఆధారంగా.. అప్పుడు జనాల యొక్క మానసిక పరిస్థితి ఆధారంగా '2018' సినిమాను రూపొందించారు. చిన్న సినిమా గా రూపొందిన ఆ సినిమా చాలా తక్కువ సమయంలోనే ఏకంగా వంద కోట్ల వసూళ్ల రాబట్టింది.తెలుగు తో పాటు ఇతర భాషల్లో కూడా డబ్ అయ్యి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. చిన్న సినిమాగా విడుదల అయ్యి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న '2018' దర్శకుడు మోస్ట్ వాంటెడ్ గా మారాడు. విభిన్నమైన ఎమోషన్స్ తో ఆ సినిమాను రూపొందించిన దర్శకుడు జూడ్ ఆంథనీ జోసెఫ్ తో లైకా వారి సినిమా మొదలు కాబోతుంది. 2018 సినిమా వంటి విభిన్నమైన కాన్సెప్ట్ తో మరోసారి పాన్ ఇండియా ప్రేక్షకులను మెస్మరైజ్ చేసేందుకు గాను దర్శకుడు ఆంథనీ జోసెఫ్ తో జత కట్టామని లైకా ప్రొడక్షన్స్ ప్రతినిధులు పేర్కొన్నారు. మరో అద్భుతమైన సినిమా జూడ్ నుండి వస్తుందని ప్రతి ఒక్కరు నమ్మకంగా ఉన్నారు.

# 'లైగర్' ఫ్లాప్ పై ఆనంద్ దేవరకొండ సంచలన వ్యాఖ్యలు!



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'లైగర్' పరాజయం గురించి తెలిసిందే. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన తొలి షోతోనే డిజాస్టర్ టాక్ ని మూటగట్టుకుని విమర్శల పాలైంది. ఈ సినిమా ఫ్లాప్ తో డిస్ట్రిబ్యూటర్లు తీవ్రంగా నష్టపోయారు. అటుపై రోడ్డెక్కడం..వాటిని భర్తీ చేయడానికి పూరి ముందుకు రావడం వంటి సన్నివేశాల్లో అప్పట్లో హాట్ టాపిక్ గా మారాయి. ఈ సినిమా ఫ్లాప్ గురించి ఇప్పటికే ఎవరి అభిప్రాయాలు వారు వెల్లడించారు.తాజాగా విజయ్ దేవరకొండ తమ్ముడు..నటుడు ఆనంద్ దేవరకొండ బేబి సినిమా ప్రమోషన్ లో భాగంగా 'లైగర్' ని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. ఆవేంటో ఆయన మాట్లోనే.. అన్న కరిష్మా లుక్స్ మాత్రమే కాదు.. ఆయన డైలాగ్ డెలివరీ.. వాయిస్ను ఎక్కువ మంది ఇష్టపడతారు.ప్రేమిస్తారు. 'పెళ్లిచూపులు' నుంచి ఒక డిఫరెంట్ వాయిస్ ఇండస్ట్రీలో వినిపించింది. ఆ వాయిస్ జనాలకి కనెక్ట్ అయింది. అలాంటిది ఆయనతో 'లైగర్' సినిమాలో నత్తితో మాట్లాడించడం అనేది మైనస్.ఇదే అంశం ఎక్కువ మంది అభిమానుల నుంచి వినిపించింది. ప్రాపర్ క్యారెక్టర్ డిజైన్ చేసుంటే సినిమా కూడా డిఫరెంట్గా ఉండేది. 'లైగర్' కోసం అన్న ఫిజికల్ గా..మెంటల్ గా చాలా కష్టపడ్డాడు. ఆసినిమా రెండేళ్ల శ్రమ. నా సినిమాలు ఫెయిలైనా? పాయింట్ ఔట్ చేసి నువ్వు ఎఫర్ట్ పెట్టలేదు కాబట్టి సినిమా పోయింది అని అన్న ఎప్పుడూ అనలేదు. తనలో ఆ గొప్ప క్వాలిటీ తనని చూసే నేర్చుకున్నాను.ఇలాంటి విషయాలు ఎన్నో అన్నని చూసి నేర్చుకోవాలి. 'లైగర్' మార్నింగ్ షో తోనే రిజల్ట్ తెలిసిపోయింది. ఇలా సినిమా పోయినప్పుడు కొందరు జనాలకి ఎలాగైనా ఎక్కించాలని చూస్తారు. కానీ అన్న మాత్రం వెంటనే 'ఖుషి' షూట్లో బిజీ అయిపోయాడు.ఆ రోజు ఒక్కడే కూర్చుని బాధపడొచ్చు. కానీ తాను అలా చేయకుండా మూవ్ ఆన్ అయ్యాడు. రెండు గంటలు జిమ్లో స్పెండ్ చేశాడు. ఎందుకంటే ఫిజికల్ ఎఫర్ట్ పెడితే మన మైండ్ కూడా ఫ్రీ అవుతుంది. అంత ఎఫెర్ట్ పెట్టే మనిషి విజయ్ అన్న' అని అన్నాడు.

# మూడేళ్ల తర్వాత మళ్లీ జేడీ థియేటర్లో!




జేడీ చక్రవర్తి అలియాస్ గెడ్డం జేడీ గురించి పరిచయం అవసరం లేదు. టాలీవుడ్ తో పాటు బాలీవుడ్ లోనూ సత్తా చాటిన నటుడు. మాలీవుడ్..కన్నడ సినిమాలు చేసారు. నటుడిగా.. విలన్గా.. హీరోగా వైవిధ్యభరితమైన పాత్రలతో ప్రేక్షకుల గుండెల్లో చోటు సంపాదించారు. 'శివ' నుంచి మొదలైన ఆయన ప్రస్తానం 'హిప్పీ' వరకూ దిగ్విజయంగా కొనసాగింది. 'మనీ'.. 'రక్షణ'.. 'వన్ బై టూ'.. 'అనగనగా ఒక రోజు'..' గులాబీ'.. 'బొంబాయి ప్రియుడు'.. 'ఎగిరే పావురమా'..' సత్య'.. 'ప్రేమకు వేళాయెరా' లాంటి ఎన్నో హిట్ సినిమాల్లో నటించారు.అయితే సెకెండ్ ఇన్నింగ్స్ లో మాత్రం బిజీ నటుడిగా మారలేకపోయారు. ప్రతిభావంతుడైనా జేడీ చేతిలో సినిమాలు లేకపోవడం అభిమానుల్లో ఇప్పటికీ చర్చనీయాంశమే. ఎంత మంది నటులొచ్చినా! జేడీ ని మ్యాచ్ చేసే నటుడు లేడు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అతనికంటూ ప్రత్యేకమైన ఇమేజ్.. ఐడెంటిటీ ఉన్న నటుడు. తాజాగా మూడేళ్ల గ్యాప్ తర్వాత ఇద్దరు అనే ఓ సినిమాలో నటిస్తున్నారు.అర్జున్ సర్జా..రాధికా కుమార్ స్వామి..జేడీ.. ఫైజల్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న చిత్రమిది. ఇందులో జేడీ ఛాలెంజింగ్ రోల్ పోషిస్తున్నాడు. సినిమాలో హీరో ఎవరు? విలన్ ఎవరు? అన్నది చివరి వరకూ ఓ సస్పెన్స్ తో కథని నడిపిస్తున్నట్లు తెలిపారు.అర్జున్...జేడీ ఇద్దరు ఇద్దరే అన్నట్లుగా సినిమా ఉంటుందని దర్శక-నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. దీన్ని బట్టి జేడీకి చాలా కాలం తర్వాత మంచి రోల్ పడినట్లు తెలుస్తోంది. మరి ఈ సినిమా జేడీని బిజీ నటుడిగా మారుస్తుందేమో చూడాలి. జేడీ కూడా వర్మ స్కూల్ నుంచి వచ్చిన సంగతి తెలిసిందే. నటుడిగా సత్తా చాటిన తర్వాత దర్శకుడిగా గురువు దారిలో నడిచే ప్రయత్నం చేసారు. కొన్ని సినిమాలు తెరకెక్కించారు. కానీ దర్శకుడిగా అంత బిజీ కాలేదు. అలాగే అప్పుడప్పుడు టీవీ షోల్లోనూ గెస్ట్ గా కనిపిస్తున్నారు.

# "సామజవరగమన" పై అల్లు అర్జున్ ప్రశంసలు!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తాజాగా శ్రీ విష్ణు ప్రధాన పాత్రలో నటించిన సామజవరగమన చిత్రాన్ని చూశారు. ఈ చిత్రం పై తన అభిప్రాయాన్ని వెల్లడించారు బన్నీ. సినిమా ను బాగా ఎంజాయ్ చేశా అని, చాలా రోజుల తర్వాత తెలుగు ఫ్యామిలీ ఎంటర్టైనర్ వచ్చింది అని ప్రశంసల వర్షం కురిపించారు. డైరెక్టర్ రామ్ అబ్బరాజు చాలా బాగా రాశారు అని, సినిమాను బాగా హ్యాండిల్ చేశారు అని తెలిపారు. హీరో శ్రీ విష్ణు శో ను బాగా నడిపినట్లు తెలిపారు. నరేష్, వెన్నెల కిషోర్, హీరోయిన్ రెబా మోనికా లది గ్రేట్ సపోర్ట్ అని అన్నారు. టెక్నిషియన్స్, ప్రొడ్యూసర్స్ కు టీమ్ అందరికీ కూడా కంగ్రాట్స్ తెలిపారు. ఇది వంద శాతం తెలుగు ఎంటర్ టైన్మెంట్ అని అన్నారు. బన్నీ చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది.



Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989